VISALAANDHRA Phone No. 5301 ఉదయం ★★ Regd No. H. 203

విశాలాంధ్ర
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44-00	----	రు. 58-00
6 నెలలకు	22-00	----	29-00
3 నెలలకు	11-25	----	14-50
నెలకు	3-75	----	5-00

విశాలాంధ్ర

703267

సంపుటి 20 సంచిక 94 | విజయవాడ 11-7-1970 శనివారం | 6 పేజీలు 12 పై.

జూలై 29 వ తేదీన
రాష్ట్ర శాసన మండలి సమావేశం

హైదరాబాద్, జూలై 10
రాష్ట్ర శాసన మండలి 17 వ సమావేశం ఈ నెల 29 వ తేదీ సాయంత్రము నాలుగు గంటలకు ప్రారంభమౌతుంది.

జిల్లా పరిషత్తుల, సమితులచట్టాన్ని సవరిస్తూ ఆర్డినెన్స్

రాష్ట్ర ప్రభుత్వంచే జారీ : పంచాయితీరాజ్ మంత్రి శ్రీ తోట రామస్వామి వెల్లడి

హైదరాబాద్, జూలై 10

ఆంధ్రప్రదేశ్ జిల్లాపరిషత్, పంచాయత్ సమితిచట్టాన్ని అమలు పరచడంలో కలుగుతున్న సాంకేతిక చిక్కులను అధిగమించేందుకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడు ఒక ఆర్డినెన్స్‌ను జారీ చేసింది.

ఇప్పుడు ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్స్ సమితి ఎన్నికల తీసుకు మాత్రమే వర్తించి ఉంటుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీతోట రామస్వామి నేడిక్కడ చెప్పారు.

ప్రస్తుతం అమలులోవున్న జిల్లా పరిషత్, సమితి చట్టంలోని ఒక అంశం మేరకు, బకాయిలు ఉన్న సర్పంచులు సమితి స్థానాలకు పోటీ చేసేందుకు అర్హులుకారు. ఈ అంశాన్ని సవరించడానికి ఈ ఆర్డినెన్స్ అవకాశం కలిగిస్తుంది.

సమితి ఎన్నికలు జూలై 18వ తేదీన ప్రారంభమవుతాయి. కాబట్టి ఆర్డినెన్సు జారీ చేయవలసిన అగత్యం ఏర్పడిందని ఆయన అన్నారు.

ఈ మధ్య జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో అవాంఛనీయమైన సంఘటనలు జరిగినట్లు తమకు ఫిర్యాదులు వచ్చాయని ఆ కారణంగా పంచాయితీ సమితి అధికారాలను తగ్గించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెల్పారు.

పంచాయితీ సమితి అధికారాలు తగ్గిస్తే, ఆ రంగంలో జరుగుతున్న అవాంఛనీయమైన సంఘటనలను కొంతమేరకైనా అనవచ్చునని ఆయన అన్నారు.

జిల్లా పరిషత్‌లకు అనుబంధంగా వున్న స్థాయీ సంఘాల సంఖ్యను తగ్గించడానికి కూడా ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన అన్నారు.

జిల్లా అభివృద్ధి బోర్డులకు ప్రస్తుతం ఎక్కువ అధికారాలున్నాయని, ఆ అధికారాలను కూడా తగ్గించడానికి ప్రభుత్వం నిశ్చయించిందని శ్రీ తోట రామస్వామి వర్తమాన విలేకరులతో చెప్పారు.

జగన్నాథరథం



త్రిపక్ష కూటమి పురోగతి!

(నేషనల్ హెరాల్డు సౌజన్యంతో,)

టీ, కాఫీ తోట కార్మికుల పని గంటలు 48 కి తగ్గింపు

కేంద్ర కార్మికమంత్రి శ్రీ సంజీవయ్య సూచన

న్యూఢిల్లీ, జూలై 10

టీ, కాఫీ తోట కార్మికుల పనిగంటలను తగ్గించేందుకు చట్టబద్ధమయిన చర్యలు తీసుకోవచ్చని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య నేడిక్కడ అన్నారు.

జాతీయ లేబర్ కమిషన్ సిఫార్సుల మేరకు తోట కార్మికుల పని గంటలు వారానికి 54 నుండి 48 గంటలకు తగ్గించి, కనిష్ఠవేతన చట్టం సౌకర్యాన్నాయికి తీసుకు రావాలని ఆయన అన్నారు.

శ్రీ డి. సంజీవయ్య నేడిక్కడ తోట పారిశ్రామిక కమిటి 13 వ సమావేశంలో ప్రసంగించారు.

జాతీయ లేబర్ కమిషన్ సిఫార్సు చేసిన విధంగా, చిన్న చిన్న తోటలలో పని చేస్తున్న కార్మికులకు రక్షణ చర్యలు కల్పించాల్సిన అవసరముందన్నారు.

ప్రస్తుతం అనేక తోటలు, తోట కార్మిక చట్టాన్ని అమలుపరచటం లేదని ఆయన తెలిపారు. తోట కార్మికులకు వైద్య సౌకర్యాల విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

ఈ విషయంలో చట్టాన్ని పూర్తిగా అమలు పరచటం ప్రభుత్వం, యాజమాన్యాల విధి అని ఆయన అన్నారు.

కార్మికులకు వంశ పారంపర్యంగా వచ్చే జబ్బులను కనిపెట్టేందుకు, ఎప్పటి కప్పుడు వైద్యపరీక్ష చెయ్యటం అవసరమని శ్రీ సంజీవయ్య అన్నారు.

గృహాలు లేని కార్మికులకు తోటలలో నివాసగృహాలు ఏర్పరచేందుకు వీలుగా తోట కార్మికచట్టాన్ని సవరించడానికి ప్రభుత్వం అంగీకరించిందని ఆయన పారిశ్రామిక కమిటీకి తెలిపారు.

సాధ్యమైనంత 8 శాతం కార్మికులకు వివాహ సౌకర్యం కల్పించాలన్న కమిటీ నిర్ణయాన్ని ఆయన ప్రస్తావించారు.

కొన్ని యాజమాన్య సంస్థలు సూచించిన విధంగా తాను ఆ లక్ష్యాలను తగ్గించేందుకు సుముఖంగా లేనని ఆయన అన్నారు.

తోట కార్మికులకై జాతీయ కార్మిక కమిషన్ సిఫార్సులను ఆయన ప్రస్తావించారు. వీటిని కమిటీ పరిశీలించాలని అందువల్ల వాటిని త్వరితంగా అమలు చేయవచ్చని ఆయన అన్నారు.

కేరళలో సిండికేటు ఎన్నికల వ్యూహం

త్వరలో నిర్ణయం

బెంగుళూరు, జూలై 10

కేరళలో వచ్చే మధ్యంతర ఎన్నికలలో అనుసరించవలసిన వ్యూహాన్ని గురించి సిండికేటు త్వరలో ఒక నిర్ణయం చేస్తుందని సిండికేటు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నేడిక్కడ తెలియజేశారు.

ఇతర పార్టీలతో ఎన్నికల పొత్తు ఏర్పాటుచేసుకొనే విషయంపై కేరళ సిండికేటు నాయకులతో సంప్రదిస్తున్నానని అన్నాడు.

కడప జిల్లాలో ఇరువర్గాల మధ్య కొట్లాట

నలుగురికి గాయాలు

హైదరాబాద్, జూలై 10

కడపజిల్లా. కోట్లమర్తి గ్రామంలో గత బుధవారంనాడు రెండు వర్గాలమధ్య జరిగిన కొట్లాటలో 4 గురు వ్యక్తులు గాయపడ్డారని నేడిక్కడికి అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

రెండు వర్గాల వారు కాల్చులు జరిపారు. కాల్చులో ఒక్కొక్క వర్గానికి చెందిన యిద్దరు వ్యక్తులు గాయపడడం జరిగింది.

పార్టీ విభేదాలే ఈ కొట్లాటకు కారణమని తెలుస్తున్నది.

సహజ వాయువుల ఉత్పత్తికి పథకం

న్యూఢిల్లీ, జూలై 10

దక్షిణ గుజరాత్ లోగ్రిడ్‌గా ఏర్పరచిన చిన్న చిన్న సహజ వాయువులను, అంకాలేశ్వర్, కాంబే గనుల నుండి సహజ వాయువును ఉత్పత్తి చేయటానికి, వినియోగించటానికి సంబంధించి, నూనె సహజ వాయువుల కమిషన్ ఒక సమగ్ర పథకాన్ని రూపొందించింది. ఈ పథకం 15 సంవత్సరాలపాటు అమలులో వుంటుంది.

ఈ పథకాన్ని కేంద్ర పెట్రోలియం రసాయనాలశాఖ పరిశీలిస్తున్నది.

దక్షిణగుజరాత్‌గనులనుండి 1970-71లో రోజుకు 12.90 లక్షల ఘనమీటర్ల నుండి 1972-73లోరోజుకు 13.72లక్షలఘనమీటర్లకు పెంచగలమని తెలుస్తున్నది.

బొంబాయి రేవులో పనులు ప్రారంభం

బొంబాయి, జూలై 10

భారీ వర్షాల మూలంగా, 5 రోజులుగా ఆగిపోయిన బొంబాయి రేవులో కార్యక్రమాలు నేడు మళ్ళీ ప్రారంభమయ్యాయి

నేడు ఎండలు బాగా కాయడంతోటి, అంతకుముందు ఆగిపోయిన ఎలెక్ట్రిక్, హైడ్రాలిక్ క్రేనులు నేడు సమ్మరంగా పని చేస్తున్నాయి.

హైదరాబాద్‌లో బెలూన్ ప్రయోగాలు

హైదరాబాద్, జూలై 9

కాస్మిక్ రేడియేషన్‌ను అధ్యయనం చేసేందుకు ఇకనుండి నగరంలో నిత్యం బెలూన్ ప్రయోగాలు జరుగుతాయి.

పెద్ద బెలూన్ల తయారీకి నూతన సాంకేతిక పద్ధతి ననుసరిస్తున్నాడు. దీనితో హైదరాబాద్‌లో మౌలాలీ ప్రాంతంవద్ద కొత్తగా బెలూన్ ప్రయోగ కేంద్రం నిర్మింప బడింది.

భారత స్వాతంత్ర్యానికి దారితీసిన పరిస్థితులు: బ్రిటిష్ ప్రభుత్వ ప్రచురణలు

లండన్, జూలై 10

1947 ఆగస్టులో బ్రిటిష్ ప్రభుత్వం, ఏ పరిస్థితులకు తలవంచి, ఏ కారణాల మూలంగా ఇండియాకు స్వాతంత్ర్యం ప్రకటించిందో వూర్తి వివరాలనుటంకిస్తూ రానున్న బ్రిటిష్ ప్రభుత్వ చరిత్రను నేడు లండన్‌లో విడుదల చేశారు.

ఆ బృహత్ చరిత్ర గ్రంథాన్ని 10 సంపుటాలుగా విభజించారు. ఆగ్రంథంలో ప్రభుత్వానికి సంబంధించిన చాలా అధికార పత్రాలను (డాక్యుమెంట్లు) సంకలనం చేశారు.

1942నుంచిఇండియాకుస్వాతంత్ర్యం సిద్ధించినా 1947 సంవత్సరం వరకు బ్రిటిష్ ప్రభుత్వానికి సంబంధించిన అతి విలువైన పత్రాలను అందులో గ్రంథస్థం చేశారు. మొదటి సంపుటమైన (928 పుటలగల)ఈచరిత్ర గ్రంథంలో 1942 నుంచి 1947 దాకా సంభవించిన బ్రిటిష్ ప్రభుత్వ రాజకీయ పరిణామాలు పరంపరగా సంకలనం చేయబడ్డాయి

బ్రిటిష్, వైస్రాయ్, బ్రిటిష్ గవర్నర్ల మధ్య జరిగిన కొన్ని వందల ఉత్తర ప్రత్యుత్తరాలను ఈ గ్రంథంలో క్రోడీకరించారు. అట్లే బ్రిటిష్ అధికారులకు, భారత జాతీయ నాయకులకు మధ్య జరిగిన వుత్తర ప్రత్యుత్తరాలు కూడా ఇందులోఉన్నాయి.

శత్రు సైన్యాలు మోహరించి వున్న ఈ తరుణంలో, ఇండియా రాజ్యాంగంలో మార్పులు చేయడం ప్రమాదాన్ని తెచ్చి పెడుతుందని అప్పటి బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ తమ మంత్రి మండలి సభ్యులను హెచ్చరించిన ఒక పత్రం కూడా ఈ చరిత్ర గ్రంథంలో చేర్చబడింది.

ఇండియాలో స్వపరిపాలనకు తీసుకోవలసిన చర్యలు వివరిస్తూ బ్రిటిష్ ప్రభుత్వం 1942 లో చేసిన 'ప్రకటన' ఈ గ్రంథంలో ఎక్కువ పేజీలను ఆక్రమించింది.

లిన్‌లిత్‌గోపై ఖండన

బ్రిటిష్ వైస్రాయి లార్డ్ లిన్‌లిత్‌గో అవలంబిస్తున్న ముష్కర సామ్రాజ్యవాదాన్ని గర్హిస్తూ అనుటి యుద్ధమంత్రి పత్రికలైన క్లిమెంట్ ఆట్లీ విడుదలచేసిన ఒక ప్రకటన కూడా ఈ గ్రంథంలో చేర్చారు.

భారత రాజ్యాంగంలో మార్పులుచేయడం అత్యహత్యాసదృశ్యమని వాదించిన

మిగతా 2 వ పేజీలో)

వివిధ పార్టీలకు నిజలింగప్ప లేఖలు

బెంగుళూరు, జూలై 10

'జాతీయ, ప్రజాస్వామిక పార్టీలన్నింటితో సహకారాన్ని కోరుతున్న సిండికేట్ ఎ. ఐ. సి. సి. తీర్మానం ప్రాతిపదికపై కమ్యూనిస్టులకు మినహా మిగతా రాజకీయ పార్టీలన్నింటికీ, తాను లేఖలు రాశానని సిండికేట్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో అన్నారు.

ఈ సందర్భంగా జనసంఘ నాయకులు శ్రీ బలరాజ్ మధోక్, ఒకరిద్దరు బి. కె. డి. నాయకులతో సహా కొందరు నాయకులు తనను కలుసుకొన్నారని ఆయన చెప్పారు.

కమ్యూనిస్టులు మినహా అన్ని ప్రజాస్వామిక పార్టీల సహకారాన్ని పొందే సమయంలో, ప్రతి రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను పరిగణనలోకి తీసుకొనడం జరుగుతుందని ఆయన అన్నారు.

తాము ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉంటామని ప్రకటించేటట్లయితే కమ్యూనిస్టుపార్టీల సహకారాన్ని తీసుకొనడానికి తన పార్టీ నిరాకరించదని ఆయన అన్నారు.

ముస్లింలీగ్, అకాలీదళ్‌కూడా తమపార్టీ చర్చలు జరుపుతుంది, ఆ రెండు పార్టీలు ప్రాథమికంగా భారతీయపార్టీలు అని ఆయన చెప్పారు.

పార్టీల మధ్య సహకారానికి 'మహత్తర సంప్రదింపు' లాంటి పదాలు వినియోగిస్తున్నందుకు ఆయన అభ్యంతరం తెలిపారు. కాంగ్రెసు పార్టీ తన తప్పిదాలను తప్పిపుచ్చుకొనడానికి 'మహత్తర సంప్రదింపు' అనే పదాన్ని ఎక్కువగా వినియోగిస్తున్నదని ఆయన నిందించారు.

కమ్యూనిజం పైపూత ప్రస్తుతం ఉన్న ధోరణులను వ్యతిరేకించడంలో సహకరించగలదని ప్రజాస్వామ్యంలో విశ్వాసం ఉన్న ప్రజలందరికీ తాను విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు.

గుజరాత్ సిండికేట్ కాంగ్రెసు పార్టీలోని భేదాభిప్రాయాలను ప్రస్తావిస్తూ, కొన్ని వత్తిళ్లలో ప్రదర్శించబడిన వార్తలు అతిశయోక్తితోకూడినవనిఅన్నారు. 'మాకు కొన్ని భేదాభిప్రాయాలు ఉన్నాయి. మేము వాటిని చర్చించాం. గుజరాత్‌లో యేమీ జరగలేదు యేమీ జరగబోదు' అని ఆయన చెప్పారు.

గత ఒక యేడాదిలో పేదల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం యేమిచేసిందో "అధికారంలో ఎలా కొనసాగాలి, ప్రభుత్వాలను కూల్చేయడమెలా? కొన్ని పార్టీలను బలహీనపరిచి, మరియు కొన్ని పార్టీలు అధికారంలో కొనసాగేందుకు వీలుగా రాజకీయ పార్టీలను చీల్చడమెలా? అనే విషయాలపై కేంద్రీకరించబడుతుంటాయి. కేంద్రప్రభుత్వం పేదల, ప్రజల ఆర్థిక పరిస్థితులలను మెరుగు పరచడానికి యేమీ చేయలేదు అని ఆయన అన్నాడు.

బ్యాంకులను జాతీయకరణ చేసినాకూడా పేద ప్రజలకు ఉదారంగా రుణాలు యివ్వి సహాయంచేయడానికి ప్రభుత్వంప్రయత్నించలేదు, ఈ విషయంలో ఇంతవరకు ఎలాంటి నిబంధనలను రూపొందించలేదు

10 అంశాల కార్యక్రమాన్నికూడ అమలు జరపలేదు అని శ్రీ నిజలింగప్ప విమర్శించారు.

గతంలో సామాన్య మానవునికి సహాయం చేయడానికి కాంగ్రెసు ప్రభుత్వాలు ప్రయత్నించాయని ఆయన అభ్యర్థనచేసుకున్నారు.

శ్రీ ఎ. కె. గోపాలన్ ఖండన

సిండికేటుతో పొత్తుపై

తిరువనంతపురం, జూలై 10

కేరళలో వచ్చే మధ్యంతర ఎన్నికలలో మార్క్సిస్టుపార్టీ సిండికేటుతో పొత్తుపెట్టుకోబోతున్నదని వచ్చిన వార్తలను మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నేడు ఖండించారు.

శ్రీగోపాలన్ వర్తమాన విలేకరులతో మాట్లాడుతూ సిండికేటుతో తమ పార్టీ ఎలాంటి సంబంధాలు పెట్టుకోదని అన్నారు. గుర్తు పెట్టుకోదగిన పార్టీ, ప్యూడల్, కాంగ్రెస్ వ్యతిరేకవర్గాలతో, వ్యక్తులతో మాత్రమే తమ పార్టీ పొత్తు పెట్టుకుంటుందని అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానమంత్రికి తమ పార్టీ గుడ్డిగామద్దతునివ్వటం లేదనిఅన్నారు.

కర్నూల్లో టెలిగ్రాఫ్ డివిజన్ ఏర్పాటు

హైదరాబాద్, జూలై 10

కర్నూల్ కేంద్ర కార్యాలయంగా కర్నూలు, కడప, చిత్తూరు, అనంతపురం రాయలసీమ జిల్లాలను ఆంధ్రప్రాంతంలోని నెల్లూరు జిల్లాను కలిపి క్రొత్త టెలిగ్రాఫ్ డివిజన్‌ను నేడు ఏర్పాటు చేశారు.

ఇంతకు ముందు హైదరాబాదు, విశాఖపట్టణం, విజయవాడల కేంద్ర కార్యాలయాలుగా మూడు డివిజన్లు ఉన్నాయి. దీనితో నాలుగవ డివిజన్ ఏర్పాటు అయింది.

ఆంధ్ర సర్కిల్‌లో టెలిగ్రాఫ్ ట్రాఫిక్ డివిజన్‌ను ఏర్పాటు చేసిన అనంతరం గత రెండు సంవత్సరాల నుంచి టెలిగ్రాఫ్ ట్రాఫిక్ విషయంలో మంచి పరిణామాలు సంభవించాయి. టెలిగ్రాఫ్ డైరెక్టరు శ్రీ సి. కె. రావు చౌదరి నేడు వర్తమాన విలేకరులకు తెలిపారు.

బుక్ చేసిన ప్రతి 15 వేల టెలిగ్రాంలకు ఒక ఫిర్యాదు అన్నదు వస్తున్నది. గతంలో ప్రతి 10 వేల టెలిగ్రాంలకు ఒక ఫిర్యాదు వచ్చేది అని ఆయన చెప్పారు.

[illegible] రాష్ట్రంలో [illegible] 41 లక్షల టెలిగ్రాంలను బుక్ చేశాయి. అన్ని రాష్ట్రాలలో కన్నా ఆంధ్రప్రదేశ్‌లో టెలిగ్రాఫ్ కార్యాలయాల సంఖ్య ఎక్కువ అని ఆయన అన్నారు.

గత యేడాది ఆంధ్రప్రదేశ్‌లో టెలిగ్రాఫ్ ట్రాఫిక్ వలన రు. 90 లక్షల ఆదాయం వచ్చింది అని తెలిపారు.

కేరళ మధ్యంతర ఎన్నికల తేదీలపై భిన్నాభిప్రాయాలు

శ్రీ సేన్‌వర్మ వెల్లడి

తిరువనంతపురం, జూలై 10

కేరళలో వచ్చే మధ్యంతర ఎన్నికల తేదీలపై రాజకీయ పార్టీలమధ్య భిన్నాభిప్రాయాలున్నాయని ఎన్నికల రిఫరమిషనర్ శ్రీ యస్. ఏ. సేన్‌వర్మ తెలియచేశారు.

తేదీల విషయంపై వివిధ రాజకీయపార్టీల నాయకులతో చర్చలు జరిపిన అనంతరం ఆయన వర్తమాన విలేకరులతో మాట్లాడుతూ పై విధంగా తెలియజేశారు.

ప్రస్తుతం అధికారంలో వున్న బహుళ సంఘటన పార్టీలు, సి. యస్. పి. ఆ సెప్టెంబరు మొదటి వారంలో ఎన్నికలు జరపాలని తెలియజేయాన్నారు. అక్టోబరు మొదటివారంలో గాని, రెండవవారంలోగాని ఎన్నికలు జరపాలని కాంగ్రెసు సూచించగా, అక్టోబరు మూడవవారంలో ఎన్నికలు జరపాలని సిండికేటు సూచించిందని అన్నారు.

గోడమీది పిల్లుల్లో చివరి వ్యక్తి వీరేంద్ర పాటిల్!

బెంగుళూరు, జూలై 10

"నేను ప్రతిపక్ష కాంగ్రెసుకు చెందినవాణ్ణి. పార్టీకి నా విధేయత విషయంలో చెప్పాలంటే గోడమీది పిల్లివాటంగా ఉండేవారిలో నేను చివరివరి వ్యక్తిని" అని మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ నేడిక్కడ అన్నాడు.

సిండికేట్‌పట్ల వున్న తన విధేయతను కాంగ్రెసుకు మళ్ళిస్తున్నానని వచ్చిన వార్తలను ఆయన తిరస్కరించారు.

ఇక్కడ కర్ణాటక వర్తకుల సంఘం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నాడు.

ఏపార్టీనిగాని, వ్యక్తినిగాని విమర్శించడం నా ఉద్దేశం కాదు. కాంగ్రెసుపార్టీ వట్లతన వత్యతగూర్చి వచ్చిన వార్తలను ప్రస్తావిస్తూ, తన 'సహకార గుణం' వల్లనే వర్తకులలో అలా వచ్చి ఉండవచ్చని ఆయన అన్నాడు.

ఇద్దరు పాక్ గూఢచారుల అరెస్టు

జమ్ము, జూలై 10

పూంచీ పోలీసులు ఇద్దరు పాకిస్థానీ గూఢచారులను ఏ. డి. ఎస్పీ ఇంద్రజీత్ అరెస్టు చేశారు.

ఇక్కడికి 140 మైళ్ళ దూరములోగల వరిహద్దు పట్టణం మెండార్‌వద్ద వీరిని అరెస్టుచేయడం జరిగింది.

ఐస్‌లాండ్ ప్రధాని మృతి

కోపన్‌హెగన్, (ఐస్‌లాండ్) జూలై 10

ఐస్‌లాండ్ ప్రధాని జ్యాన్ బెనెడిక్ట్స్. ఆయనకార్యాలయ. మనుమరు గతరాత్రి యక్కడ జరిగిన అగ్నిప్రమాదానికి గురై మృతి చెందాడు.

ఆయన నివాస గృహానికి అగ్నిప్రమాదం సంభవించగా అప్పుడే నివసిస్తున్న ఒక మతబోధకుడు కనుగొన్నాడు. ఈవిషయాన్ని తెలుసుకొని అనేకమంది ప్రధాని యింటికి వచ్చేసరికి ప్రధాని, ఆయన భార్య, మనుమరు మృతిచెంది ఉన్నారు.

బెనెడిక్టెస్ ఇండిపెండెంట్స్ పార్టీ అధ్యక్షులు. ఆయన 1963 నవంబరులో ప్రధాని అయ్యారు.

శ్రీ బహుగుణ ఒరిస్సా ఆగమనం

భువనేశ్వర్, జూలై 10

ఒరిస్సా రాష్ట్రంలో రెండురోజులపాటు [illegible] కార్యదర్శి శ్రీ పాటిల్. [illegible] నేడిక్కడికి వచ్చారు.

రాష్ట్రంలో పార్టీ యంత్రాంగాన్ని పటిష్టం చేయడమే తన పర్యటన వుద్దేశమని శ్రీ బహుగుణ తెలిపారు.

రాష్ట్రంలోని కాంగ్రెస్ కార్యకర్తలను, నాయకులను కలుసుకుంటానని ఆయన అన్నారు.

కేంద్రం న్యాయ, సాంఘిక సంక్షేమ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఆర్. జగన్నాథరావు, స్టేట్ మంత్రి శ్రీమతి నందినీ శతపథి శ్రీ బహుగుణ వెంట వచ్చారు.

ఆంధ్రా యూనివర్శిటీ
బి. ఎ; బి. యస్. సి; బి. కాం. [ఆర్. ఆర్.] పరీక్షా ఫలితాలు

5 వ పేజీలో

సీనియర్ అధికారులతో ప్రధాని చర్చలు

రాజభరణాల రద్దు విషయమై

న్యూఢిల్లీ, జూలై 1

రాజ భరణాల, ప్రత్యేక సౌకర్యాల రద్దు విషయమై హోం మంత్రిత్వశాఖ, న్యాయశాఖ సీనియర్ అధికారులతో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు తిరిగి చర్చలు జరిపారు.

స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్, హోంశాఖ కార్యదర్శి శ్రీ యస్. ఏ. సింగ్, న్యాయశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. యస్. గౌబా ఈ చర్చలలో పాల్గొన్నారు.

రాజ భరణాల సమస్యపై ఒకే వారంలో అధికారులతో ప్రధాని చర్చలు జరపటం యిది రెండవసారి.

భరణాలను, ప్రత్యేక సౌకర్యాలను రద్దు చేయాలన్న బిల్లు ఒకటి పార్లమెంటు ఎదుట ఉంది. జూలై 27 వ తేదీన ప్రారంభం కానున్న వర్షాకాల పార్లమెంటు సమావేశంలో ఈ బిల్లును పరిశీలించనున్నారు. మాజీ రాజాల భరణాలను, ప్రత్యేక సౌకర్యాలను రద్దుచేయ మన్నపుడు, నష్టపరిహారం సమస్యపై ఒక పరిష్కారాన్ని కనుగొనాలని ప్రభుత్వ నాయకులు భావిస్తున్నారు.

విజయవాడలో [illegible]

హైదరాబాద్, జూలై 10

నక్సలైట్లుగా చెప్పబడుతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారని నేడిక్కడికి అందిన వార్తలవల్ల తెలుస్తున్నది, ఈ ముగ్గురూ విజయవాడలో విద్యుద్బోర్డులో ఉద్యోగం చెందిన ఒక విద్యార్థి వున్నారు.

కృష్ణా జిల్లాలో జరిగిన ఒక హత్య కేసు, బందిపోటు కేసులో సంబంధమున్నదని వీరి కోసం పోలీసులు కొద్ది రోజులుగా గాలిస్తున్నారు.

బందరు గూడానికి చెందిన పెద్దమ్మ అనే వ్యక్తిని మంటాడ గ్రామంలో, బి. లక్ష్మణరావును విజయవాడలోని సత్యనారాయణపురంలో అరెస్టుచేశారు. వీరివద్దనుండి రెండు బంగారు గొలుసులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

విజయవాడ ట్యుటోరియల్ కళాశాలకు చెందిన విద్యార్థిని పట్టణంలోని బస్‌స్టాండ్ వద్ద నేటి తెల్లవారుజామున అరెస్టుచేసినట్లు అధికారులు తెలియజేశారు.

తూర్పుపాక్ నుండి 1.25 లక్షల కాందిశీకులు భారత్ రాక

న్యూఢిల్లీ, జూలై 10

తూర్పు పాకిస్థాన్ నుండి ప్రస్తుతం భారత దేశానికి తరలివస్తున్న కాందిశీకులకు తాత్కాలికంగా నివాసాన్ని కల్పించే నిమిత్తం దండకారణ్య ప్రాంతంలో రెండు సహాయక శిబిరాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది.

కేంద్ర కార్మిక పునరావాస శాఖామంత్రి శ్రీ జగజీవన్‌రామ్ వర్తమాన విలేకరులకు నేడు పై విషయాన్ని తెలియజేశారు. పశ్చిమ బెంగాల్‌లో తాత్కాలికంగానైనా వసతులు కల్పించటానికి ఇంకా మార్గం అవకాశం లేనందున దృష్ట్యా ఈ రెండు శిబిరాలను ఏర్పాటు చేయవలసి వచ్చిందని అన్నారు.

పశ్చిమ బెంగాల్లోని వివిధ కాందిశీక శిబిరాలను ఆయన నిన్న సందర్శించారు. ప్రస్తుతం రోజుకు 1500 మంది తూర్పు పాక్ నుండి భారతదేశానికి వస్తున్నారని చెప్పారు. దేశం లోని యితర ప్రాంతాలకు వీరిని తరలించే వరకూ బిహార్, హరియానాలో, పంజాబ్, జాతీ ప్రాంతాలలో తాత్కాలిక వసతులు ఏర్పాటుచేయడం జరుగుతుందని చెప్పారు.

ఈ సంవత్సరం జనవరినుండి ఇంతవరకు 1.25 లక్షలమంది పశ్చిమ బెంగాల్‌లో ప్రవేశించారని అన్నారు. వీరిలో 75 వేల మందిని వివిధ రాష్ట్రాలకు తరలించడం జరిగిందని చెప్పారు. వీరిలో ఎక్కువమందికి మధ్యప్రదేశ్‌లోని మారాలో శిబిరంలో వసతులు కల్పించడం జరిగిందన్నారు.

కొత్తగా వచ్చే కాందిశీకులకు తాత్కాలిక సహాయాన్ని సమకూర్చడమే తక్షణ కర్తవ్యమని అన్నారు.

బెంగాల్ గవర్నర్, ప్రభుత్వ అధికారులతో చర్చించారని, తాత్కాలికంగా కొన్ని శిబిరాలను ఏర్పాటుచేయటానికి వారు అంగీకరించారని అన్నారు.

తూర్పు పాక్ నుండి పెద్దఎత్తున కాందిశీకులు భారతదేశానికి రావటం వల్ల ప్రధాని ఆందోళన చెందుతున్నారని, త్వరలో ఈ సమస్యపై పాకిస్థాన్‌తో చర్చలు జరపటం అవసరమవుతుందని అన్నారు.

వివిధ శిబిరాలను సందర్శించిన సందర్భంగా పాకిస్థాన్ నుండి ఇంత పెద్దఎత్తున ప్రజలు తరలి రావటానికి కారణాలను తెలుసుకొనటానికి ప్రయత్నించానని అన్నారు. అర్థరహిత దురవస్థలు, సామాజిక అన్యాయం, భద్రత లేకపోవడం, రాజకీయ ఉద్దేశ్యాలు యిందుకు కారణమని చెప్పారు.

పశ్చిమ బెంగాల్లో వీరందరు ఉచితంగా భూములను పంచిపెడుతున్నట్లు పాకిస్థాన్‌లో కొన్ని కక్షులు అల్పసంఖ్యాక వర్గాలలో ప్రచారం చేస్తున్నాయని. ఇది కూడా ఒక కారణమని అన్నారు.

కాందిశీకులకు సౌకర్యాలను కల్పించటంలో వివిధ రాష్ట్రాలు ఎంతవరకు సహకరించగలవన్న విషయాన్ని తెలుసుకొనే నిమిత్తం ప్రధాని వివిధ రాష్ట్రాలకు కేంద్ర మంత్రిత్వశాఖల అధికారులను పంపారని, వారు త్వరలో తమ వివేదికలను అందజేయనున్నారని చెప్పారు.

అగ్నేయాసియాలో అమెరికా జోక్యం

ప్రపంచ యువజన మహాసభ ఖండన

ఐ. టా. స., జూలై 10

అగ్నేయాసియాలో అమెరికా జోక్యాన్ని నిన్న ఇక్కడ ప్రారంభమైన ప్రపంచ యువజనుల మహాసభ ఖండించింది.

చైనా, ఉత్తర వియత్నాం, ఉత్తరకొరియా ప్రతినిధులను నేడుగా ఆహ్వానించనందుకు కమ్యూనిస్టు దేశాల ప్రతినిధుల అధ్యక్షుడు, ఆసియా, కెనడా, పశ్చిమ యూరప్ దేశాల ఐ.టా.స.కు విమర్శించాయి.

మహాసభలో దక్షిణ వియత్నాం, దక్షిణ కొరియా, తైవాన్ ప్రతినిధులు పాల్గొంటున్నందున ఈ దేశాల విమర్శిస్తూ ఇవి అమెరికా తొత్తు ప్రభుత్వాలకి ప్రాతినిధ్యం వహిస్తున్నాయికి పేర్కొన్నారు.

గ్రీకులోని సైనిక ప్రభుత్వాన్ని, ఆ దేశానికి చెందిన ప్రజల వాగ్గేయకారుడు మికిస్ థియోడొరాకిస్ ఖండించగానే సభలో పెద్ద పెట్టున హర్షధ్వానాలు చెలరేగాయి

గ్రీస్ సైనిక ప్రభుత్వానికి అమెరికా సహకారం వున్నదని ఆ వాగ్గేయకారుడు పేర్కొన్నారు.

పాలస్తీనా యువకుని సూచనపట్ల సర్వత్రా హర్షం

యూదులు, ముస్లిములు, క్రైస్తవులు అందరికీ సమానహక్కులు గల సెక్యులర్ రాజ్యం ఏర్పడాలని ఒక పాలస్తీనా యువకుడు సూచించగానే సభలో సర్వత్రా ఆమోదం వ్యక్తమైంది.

ఉథాంట్ విచారం

ఐ.రా.స. లో ఇప్పటికీ మానవ జాతి గొంతు ప్రత్యక్షంగా వినిపించటంలేదని ఐ. రా. సం. ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడు ఇక్కడ ప్రపంచ యువజన మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ తమ విచారాన్ని వ్యక్తం చేశారు.

ప్రపంచ వ్యవహారాల్లో మానవ వ్యక్తిత్వానికి ప్రాధాన్యత యిచ్చి మానవాళిపట్ల భక్తి పెంపొందించుకోవాలనిఆయన అన్నారు.

ఈ మహా సభకు 120 దేశాలనుండి 800మంది ప్రతినిధులు వచ్చారు. ప్రతినిధులలో ఎక్కువ 18 నుండి 25 సంవత్సరాల వయస్సు వారే.

గత 25 సంవత్సరాలలో రాజకీయ రంగంలో ఐ.రా.స. సైవల్యాలను వివరిస్తూ, ఐ.రా.స. సూత్రాలు వైఫల్యం చెందుతేదని ఇటీవలి గొడవిస్తానని ప్రమాణంచేసిన రోజుల్లో సూత్రాలను ఉల్లంఘించాయని ఆయన అన్నారు.

నిరక్షరులేని సాక్షరులోమారికారాన్ని ఎంతవరకైతే తాకుతుందో అంతవరకు ప్రస్తుతమున్న అసంతృప్తికర మైన పరిస్థితి కొనసాగుతుందని ఆయన అన్నారు.

సౌరభ్య సంఘం ఏర్పాటు

దక్షిణ కొరియా, దక్షిణ వియత్నాం, పాకిస్థాన్ మహాసభకు వాస్తవాన కూడదని సోవియట్ చేసిన డిమాండ్‌పై ఎరిక్సన్ అరిపేందుకు 13 మంది సభ్యులతో సౌరభ్య సంఘం ఏర్పడింది

బ్రిటన్ రేవు కార్మికసమ్మె పిలుపు

జోక్యానికి ప్రభుత్వ నిర్ణయం

లండన్, జూలై 9

బ్రిటన్‌లో రేవు యజమానులకు కార్మికులకు మధ్య వివాదంలో జోక్యం కల్పించుకోవాలని బ్రిటిష్ ప్రభుత్వం నేడు నిర్ణయించింది.

ఈ వివాదం పరిష్కరించకపోతేసంగతి వారంరోజుల్లో దేశమంతటా రేవు కార్మికుల సమ్మె చేయాల్సిందిగా యూనియన్ పిలుపునిచ్చింది.

సమ్మె ప్రారంభమైతే ఎదిస్థితి విషమిస్తుందనే అభిప్రాయంతో ఈ వివాదంలో జోక్యం కల్పించుకోవలసివస్తున్నామని ఉద్యోగ ఉత్పత్తిశాఖ మంత్రి రాబర్ట్‌కార్, కామన్స్ సభలో తెలిపారు.

సమ్మె పిలుపు

బ్రిటన్‌లోని అన్ని ప్రధాన రేవులలోను జూలై 14 నుండి నిరవధిక సమ్మెను ప్రారంభించాల్సిందిగా 47 వేల మంది రేవు కార్మికులకు ప్రాతినిధ్యం వహించే నాలుగు జాతీయ రేవు కార్మిక యూనియన్లు పిలుపునిచ్చాయి.

రేవు కార్మికులకు వారానికి ఇచ్చే కనీసవేతనం 11 పౌన్లు (198 రూపాయలు) నుండి 20 పౌన్లు (360 రూపాయలు) కు పెంచాల్సిందిగా డిమాండ్ చేస్తున్నారు. యజమానులతో చర్చలు ప్రయోజనంలేకపోవటంతో సమ్మె పిలుపు ఇవ్వబడింది.

సమ్మె పిలుపు ప్రకటితమైన వెంటనే లండన్ స్టాక్ మార్కెట్‌లో స్టెర్లింగ్ విలువ పడిపోయింది

రేవు ఉద్యోగుల జాతీయ సంఘం అధ్యక్షుడు జార్జిటాంగే ఈ వివాదంలో ఎవరైనా మధ్యవర్తిత్వపిపిల్లయితే తాము హర్షించగలమని తెలిపారు.

గూడ్సు ప్రమాదం

హైదరాబాద్, జూలై 9

దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్-మార్నింగ్ స్టేషను మధ్య హార్డింగ్‌పేట్ వద్ద పైన్ మధ్యాహ్నం గూడ్సు బండి పట్టాలు తప్పింది.

జిల్లా స్థాయిలలో మందుల షాపులు

న్యూఢిల్లి, జూలై 9

అవసరమైతే జిల్లా స్థాయిలో సర్వజనమైన ధరలకు బిల్లరగా మందులు అమ్మే షాపులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ఈ విషయాన్ని పెట్రోలియం రసాయనాల మంత్రిత్వ శాఖకు, పార్లమెంటు సభ్యులతో కూడిన సలహా సంఘానికి మంత్రి డాక్టర్ త్రిగుణ సేన్ చెప్పారు.

మందుల ధరల ఉత్పత్తివ్యయములనివ్యయమై డ్రగ్ కంట్రోలర్‌ఆలను దృష్టిసారించి రాష్ట్ర ప్రభుత్వాలను కోరామని ఆయన చెప్పారు.

మందులఉత్పత్తిచేసేకంపెనీల్ప్రకటించే మందులధరలనుపరిశీలించేందుకు నిపుణులతో కూడిన అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేస్తున్నామనీ, మందుల అసలు ధరల ప్రకటన త్వరలో జరుగుతుందని ఆయన చెప్పారు.

ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ సంస్థ (ఐ. డి. ఎ. ఎల్.) తయారుచేసిన మందుల ధరలు ఉత్పత్తి ఖర్చుకన్నా తక్కువగా నిర్ణయించడం జరుగుతున్నదన్నారు.

స్వదేశంలో తయారు చేయటం కంటే కొన్ని వస్తువులు, విదేశాలనుండి దిగుమతి చేసుకుంటేన తరచుగా వస్తాయన్నమాట నిజమేనని ఆ వస్తువులలో మందులుకూడా ఒకటనీ డాక్టర్ త్రిగుణసేన్ చెప్పారు.

ఐ డి ఎ ఎల్ 1972 నాటికి పడుకుంటుందని అనుకుని ధరలు తీసుకుంటున్నామని మంత్రి చెప్పారు.

పార్లమెంటు ముందు ధర్నా

శ్రీ యస్. యం. బెల్కర్జీ హెచ్చరిక

న్యూఢిల్లి, జూలై 9

కాన్పూర్‌లోని న్యూ విక్టోరియా మిల్సును జూలై 27వ తేదీ నాటికి ప్రారంభించకపోతే పార్లమెంటు ఎదుట ధర్నా ప్రారంభించగలనని శ్రేష్ఠ యూనియన్ నాయకులు శ్రీ యస్. యం. బెల్కర్జీ నేడిక్కడ హెచ్చరించారు.

కాన్పు, పరిశ్రమలపై పార్లమెంటుపక్షాలు పార్లమెంటు వర్షాల సమావేశం ప్రారంభమయే రోజు నుండి అక్కడ ధర్నా చేయగలమని ఆయన వెల్లడించారు.

ఆ మిల్లులను కేంద్రప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, 2 నెలల నుండి అనేకమంది డిమాండ్ చేస్తున్నారు. ఆ మిల్లులను మూసివేసినందువల్ల 4 వేల మంది కార్మికులు నిరుద్యోగులయ్యారు.

శ్రీ యస్. యం. బెల్కర్జీ నాయకత్వాన 15 మంది సభ్యుల బృందం మొట్టమొదట ప్రధానిని నేడు కలుసుకుంది. ఈ డిమాండ్ విషయమై వత్తిడి తెచ్చేందుకు వారామెను కలుసుకున్నారు.

కాన్పూర్‌లో అనేక టెక్స్‌టైల్ మిల్లులలో తప్పనిసరి మేనేజ్‌మెంటును శ్రీ బెల్కర్జీ ప్రధాని దృష్టికి తీసుకువచ్చారు.

కాన్పూర్‌లో మరొక రెండు మిల్లులూ పాక్షికంగా మూతపడే వని అనుకుంటున్నందున, 3 వేలమంది కార్మికులు నిరుద్యోగులయ్యారని ఆయన తెలిపారు.

ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుకలిగి ధర్నాకు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇజ్రాయిల్‌కు 6 ఫాంటమ్ జెట్‌లు

కైరో, జూలై 9

ఇజ్రాయిల్‌కు 6 ఫాంటమ్ జెట్ విమానాలు సంపేందుకు అమెరికా అధ్యక్షుడు నిక్సన్ నిర్ణయించారు

ఈజిప్టు యుద్ధరంగంలో ఇజ్రాయిల్ సక్షాలను పూర్వేసేందుకు ఇవి సంపనడుతున్నాయి గత 9 రోజులుగా ఈజిప్టు యుద్ధరంగంలో ఇజ్రాయిల్‌కు అమెరికా అందిస్తున్న మూడవ విమానం కైరో లో బయటపడినట్టు పోయిందని వార్తలు తెలుపుతున్నాయి.

వాషింగ్టన్‌లోని అల్ అహ్రామ్ విలేకరి ఆ విషయం తెలిపారు. ఈ నిర్ణయం రహస్యంగా తీసుకోబడినదనీ, గత 48 గంటలలో ఇజ్రాయిల్‌కు తెలియచేయబడినదనీ ఆ విలేకరి తెలిపారు.

ఫాంటమ్‌లెట్ల సంపకం అక్టోబరులో ప్రారంభమవుతుంది. 2 సంవత్సరాలక్రితం అమెరికా - ఇజ్రాయిల్ మధ్య 50 ఫాంటమ్‌ల సంపకానికై ఒప్పందం జరిగింది.

8 జిల్లాల కలెక్టర్ల సమావేశం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, జూలై 9

ఈ రోజు 8 జిల్లాల కలెక్టర్ల సమావేశం ఇక్కడ సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. సమావేశానంతరం అధికార ప్రతినిధి ఒకరు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రుసాను సహాయ విధితో చేపట్టిన కార్యక్రమాలను సమీక్షించడం జరిగిందనీ, మంజూరు చేయబడిన 18 కోట్ల రూపాయలలో ఇప్పటికి రు. 15 కోట్లు అప్పు చేయడం జరిగిందనీ చెప్పారు.

ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ రాష్ట్రం నుండి 3.5 లక్షల టన్నుల బియ్యం ఎగుమతికై కేటాయించినట్లు, రాష్ట్రం లోపల బియ్యం పరిస్థితి సంతృప్తికరంగా వున్నదనీ, స్వేచ్ఛా రవాణాను అనుమతించినట్లు తెలిపారు.

మిల్లర్లు ప్రతినిధి మాట్లాడుతూ కృష్ణా జిల్లా లేవి క్రింద ఇవ్వవలసిన బియ్యం కోటాలో కొద్ది భాగమే ఇవ్వడం జరిగిందనీ అందుకని ప్రభుత్వం జిల్లాలోని మిల్లర్లకు పర్మిట్లు ఇవ్వటం లేదని చెప్పారు. పశ్చిమ గోదావరి జిల్లాలో 50 వేల టన్నుల లెవీ బియ్యం మిల్లర్లు ఇవ్వవలసి వుండగా 30 వేల టన్నులు ఇచ్చారు. అయినా అక్కడి మిల్లర్లకు పర్మిట్లు ఇస్తున్నారన్నారు.

సెప్టెంబరు 2 న ఎన్నికలు: ఐక్య సంఘటన నిర్ణయం

తిరువనంతపురం, జూలై 9

కేరళ ఐక్య సంఘటన ప్రభుత్వ సమన్వయ కమిటీ నేడిక్కడ మూడు గంటలపాటు చర్చలు జరిపింది. రేపు సమిష్టిగా ఎన్నికల కమిషనర్‌ను కలుసుకొని సెప్టెంబరు 2 వ తేదీ ఎన్నికలు జరపాలని విజ్ఞప్తి చేయాలని నిర్ణయించారు.

పి. ఎస్. పి ని చేర్చుకునే విషయం నేటి సమావేశంలో కూడా చర్చకు వచ్చింది.

ఐ ఎన్.సి, తన మామూలు ధోరణిగా అభ్యంతరం తెలుపుతూ తమ వైఖరిని సమీక్షించుకోనందున మరికొంత వ్యవధి కావాలని కోరినందున ఈ విషయమై నిర్ణయంతీసుకోలేదు మిగతా భాగస్వామ్య పార్టీలన్నీ పి. ఎస్. పి. ని చేర్చుకోవాలని గట్టిగా అభిప్రాయపడ్డాయి,

రేపు ఐ. ఎన్. సి. కార్యవర్గ సమావేశం జరుగనున్నది. ఈ సమావేశానంతరంగానే ఐ. ఎన్, సి. తుది నిర్ణయం వెల్లడిచేయగలదు

ఐక్యసంఘటన సభ్యభాగస్వామ్యపార్టీలన్నీ సమన్వయకమిటీ సమావేశానికి వచ్చాయి, దాదాపుగా అందరు నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి గృహంలో జరిగిన ఈ సమావేశానికి ఐ. యన్. సి. మంత్రి ఓ. కోరన్‌తోనూ మంత్రులందరూ హాజరైనారు.

రేపు చర్చలు కొనసాగుతాయి.

పోలీసులపై విచారణ ప్రారంభం

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, జూలై 9

గుంటూరు నాన్‌టిమేటర్ సమీపంలో గత ఫిబ్రవరి 24 వ తేదీన దేవరకొండపాలి శ్రీ తింగల లక్ష్మయ్యను నక్సల్వాదం, నాగిరెడ్డి అను పోలీసులు, శ్రీ వెంకటేశ్వర్లు అను డిస్మిస్ చేయబడిన పోలీసు కొట్టడం, 150 కాలేసిన వార్త విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

ఈ కేసు ఈ నెల 2, 3 తేదీలలో 3 వ అడిషనల్ డిస్ట్రిక్ట్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో జూన్ 4 వ తేదీ నుండి విచారణ ప్రారంభమయింది. ప్రాసిక్యూషన్ తరపున ఏ. పి. పి. శ్రీ ఎస్. ఆంజనేయులు ముద్దాయిల తరపున శ్రీ యస్. మస్తానరావు వాదిస్తున్నారు.

ఈ నెల 2, 3 తేదీలలో జరిగిన క్రాస్ పరీక్షలో ఫిర్యాదు శ్రీ తింగల లక్ష్మయ్య ఫిబ్రవరి24న తెల్లవారుజామున మార్కెట్ వద్ద జరిగిన సంఘటనలో తాను తెలియక నాకే తియేటర్ వెంటపడుతున్నారని నక్సల్వాదం, నాగిరెడ్డి అను పోలీసులు, వెంకటేశ్వర్లు అనుకూల కానిస్టేబుల్ త్రాగి దిగ్భ్రాంతిగా లాఠీతో తనను కొట్టి తన చెల్లెలు వైద్యం కొరకు తెచ్చిన 150 రూపాయలు బలవంతాన లాక్కున్నారని తెలియచేశారు.

విచారణ తిరిగి జూలై 16 వ తేదీకి వాయిదా వడినది.

డిప్యూటి రిజిస్ట్రార్లు నియామకం

సెషన్ కాటగిరి డిప్యూటి రిజిస్ట్రార్ శ్రీ సి. నారాయణస్వామి, 8 కాలాంధ్రలో 8 మందికోసం ఆనరేటివ్ సబ్ రిజిస్ట్రార్లను నియమించి జూలై 1 వ తేదీ నుండి తెనాలిలో డిప్యూటి రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభించి పని చేయనున్నదని తెలిపారు.

8 మంది కోఆపరేటివ్ సబ్ రిజిస్ట్రార్లను డిప్యూటి రిజిస్ట్రార్ పర్యవేక్షణలో స్వతంత్రంగా వ్యవహరిస్తారని కూడా శ్రీ నారాయణస్వామి వివరించారు.

జిల్లాలోని వివిధ తాలూకాలలో 1972 సహకారసంవత్సరపు సంఘాల పని చేస్తున్నదనీ పునర్వ్యవస్థీకరణానంతరం సర్వ రావు పేట, తెనాలి, గుంటూరులలో మూడు రెవిన్యూ డివిజన్లుగా ఏర్పడినందుకు మూడు డిప్యూటి రిజిస్ట్రార్ కార్యాలయాలు ఎనిమిది గురవం కూడా స్పెషల్ డిప్యూటి రిజిస్ట్రార్ తమ ప్రకటనలో తెలిపారు.

పరిశీలీకరణ ద్వారాను, సిబ్బందిని వివిధ కేంద్రాలలో నియమించడంద్వారాను ప్రజలలో సహకార సంఘాలపట్ల నిబంధనలు ఏర్పడునని కూడా శ్రీ నారాయణస్వామి తెలిపారు.

తాడికొండ సమితి అధ్యక్షుని అభినందనసభ

తాడికొండ పంచాయతీ సమితి అధ్యక్షుని పదవీకాలం పూర్తి అవుతున్నందున పంచాయతీ సమితి ఉద్యోగులు జూలై 8 వ తేదీ రాత్రి అభినందన సభ ఏర్పాటు చేశారు.

అభినందన సభకు వి. డి. వో శ్రీ గంగారావు అధ్యక్షత వహించారు.

సమితి అధ్యక్షులు శ్రీ నల్లపనేని కోటేశ్వరరావు సన్మానానికి కృతజ్ఞత తెలియజేస్తూ, సమితి అభివృద్ధి పెంగాన్ని, పరిపాలన సమర్థవంతంగా జరుగుటకు సమితి ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పరస్పర సహకారం పెంపొందాలని అంటూ, అటువంటి సహకారాన్ని సమితి ఏర్పాటు తనకు అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

సమితి అధ్యక్షులు సేవాపక్షిని అభినందిస్తూ వి. డి. వో. శ్రీ గంగారావు, జిల్లా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ ఎన్. గోపాలకృష్ణమూర్తి ప్రసంగించారు.

పంచాయతీ ఆఫీసర్ శ్రీ కొత్త నరసింహారావు కృతజ్ఞతలు తెలియచేశారు.

ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం

గుంటూరు ప్రెస్ క్లబ్ వార్షిక సమావేశం 6 వ తేదీన మధ్యాహ్న 2 గంటలకు ప్రెస్‌క్లబ్ భవనంలో శ్రీ వి. సోమయాజుల అధ్యక్షతన జరిగింది.

క్లబ్‌ను సమర్థవంతంగా నిర్వహించుటకు అవసరమైన కొన్ని మార్పులతో కాన్‌స్టిట్యూషన్‌ను కొన్ని సవరణలతో సభ్యులు ఆమోదించారు.

అనంతరం నూతన కార్యవర్గ ఎన్నికలు రహస్య బాలెట్ ద్వారా జరిగాయి

అధ్యక్షులుగా శ్రీ మన్నవ గిరివరరావు, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు కొన్నంగడ్డ జోషి, వి. సోమయాజులు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ యస్. సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా శ్రీ కె పాండురంగారావు ఎన్నికైనారు

కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు యమ్. వెంకట్రావు, దమరాజు విజయ్యా, పి యస్. వెంకటేశ్వరరావు, జి. కుటుంబరావులు ఎన్నికయ్యారు.

వెజిటబుల్ కమిషన్ మర్చంట్స్ అసోసియేషన్

వెజిటబుల్ కమిషన్ మర్చంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఇటీవల జరిగాయి. అధ్యక్షులుగా శ్రీ షేక్ దిల్ మహబూబ్ కార్యదర్శిగా శ్రీ యస్. ఈశ్వరరావు ఉపాధ్యక్షులుగా, శ్రీ జి. సుబ్బారావు సహాయ కార్యదర్శిగా శ్రీ కె. గోపాలరావు, కోశాధికారిగా బి జగన్నాథం ఎన్నిక అయ్యారు.

సీమరీప్ దిశగా విముక్తి సేనల పురోగమనం

సీమరీప్, (కాంబోడియా) జూలై 8

కాంబోడియా విముక్తి సేనల్లో ఒక దళం సీమరీప్, అంగార దాస్త్రత్యక దేవాలయాలు వైపుగా పురోగమిస్తున్నదని, ఆ ప్రాంతాన్ని అతి త్వరలోనే ఆక్రమించి, సీహనూక్ ప్రభుత్వం పరిపాలన కింపికి ఆ ప్రాంతాన్ని తీసుకుంటుందని నేడిక్కడ అధికారవర్గాలు ప్రకటించాయి.

విముక్తి సేనలు మొత్తం ఆ ప్రాంతాన్ని రెండు వారాలలోగా స్వాధీనం చేసుకోవచ్చునని గూఢచారి కాక వివేదికలు తెలుపుతున్నవని అధికారవర్గ ప్రతినిధి తెలియచేశారు.

సమీప్యతులైన సీహనూక్‌ను తిరిగి అధికారంలోకి రప్పించేందుకు రచించిన ప్రణాళికలో సీమరీప్ ప్రాంతం స్వాధీనం చేసుకోవడం ఒక అంశాగమని కొన్ని వదంతులు ప్రచులుతున్నాయి.

బంగ్లా కాంగ్రెస్- 8 పార్టీల ప్రతినిధుల చర్చల్లోసానుకూల్యం

కలకత్తా, జూలై 9

బంగ్లా కాంగ్రెస్ నాయకులు 8 పార్టీల నాయకులు నిన్న ప్రారంభించిన చర్చలు నేటితో ముగిశాయి. చర్చల వివరాలు, రెండు వర్గాల మధ్య మరింత సానుకూల వాతావరణం ఏర్పడుతున్నదని కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి శ్రీ సోమనాథ్ లాహిరి ప్రకటించారు.

బంగ్లా కాంగ్రెస్ రాష్ట్ర కమిటి సమావేశం ఈ నెలలోనే జరుగుతుందని, ఆ సమావేశం ముగిసిన వెంటనే బెంగాలీ పార్టీల సంఘటనలో చేరే విషయమై బంగ్లాకాంగ్రెస్ తుదినిర్ణయం తీసుకుంటుందని శ్రీ సోమనాథ్ లాహిరి చెప్పారు.

ఆ చర్చలలో పాల్గొన్న బంగ్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ తాము ఈ నెల 11 వ తేదీన రాష్ట్ర గవర్నరును కలుస్తామని పత్రికా విలేకరులతో చెప్పారు. అంతకు ముందు వివరాలివ్వడానికి ఆయన నిరాకరించారు

బంగ్లాకాంగ్రెస్ ప్రతినిధులు, 8 పార్టీల ప్రతినిధులు తమ చర్చలలో, 8 పార్టీల ఎజండా ఎట్టి 13 అంశాల కార్యక్రమం గూర్చి ఎస్తాయించారని ఇంకా తదితర సమస్యలు గూర్చి కూడా చర్చించారని శ్రీ సోమనాథ్ లాహిరి విలేకరులకు తెలియచేశారు.

బంగ్లాకాంగ్రెస్ రాష్ట్ర కమిటి సమావేశానంతరం బంగ్లా కాంగ్రెస్ ప్రతినిధులు, 8 పార్టీల ప్రతినిధులు మళ్ళీ సమావేశమై చర్చిస్తారనికూడా ఆయన పేర్కొన్నారు.

సంచాయతీ సమితి ఉద్యోగులు జూలై 8 వ తేదీ రాత్రి అభినందన సభ విందు ఏర్పాటు చేశారు.

అభినందన సభకు వి. డి. వో శ్రీ గంగారావు అధ్యక్షత వహించారు.

సమితి అధ్యక్షులు శ్రీ నల్లపనేని కోటేశ్వరరావు సన్మానానికి కృతజ్ఞత తెలియజేస్తూ, సమితి అభివృద్ధి పెంగాన్ని, పరిపాలన సమర్థవంతంగా జరుగుటకు సమితి ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పరస్పర సహకారం పెంపొందాలని అంటూ, అటువంటి సహకారాన్ని సమితి ఏర్పాటు తనకు అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

సమితి అధ్యక్షులు సేవాపక్షిని అభినందిస్తూ వి. డి. వో. శ్రీ గంగారావు, జిల్లా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ ఎన్. గోపాలకృష్ణమూర్తి ప్రసంగించారు.

పంచాయతీ ఆఫీసర్ శ్రీ కొత్త నరసింహారావు కృతజ్ఞతలు తెలియచేశారు.

బ్రిటిష్ ప్రభుత్వ ప్రచురణలు

(1 వ పేజీ తరువాయి)

లాస్టు లివ్‌లీ గోను అట్లీ అనువాదంలో ప్రచురించారు.

ఇండియాను స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంలో ఇంగ్లాండ్ ప్రధానిగా ఉన్న అట్లీ ఒక వ్యాసంలో ఇలా విజ్ఞప్తిచేశాడు: "రాజకీయ విజ్ఞత ప్రదర్శించే సమయం అనన్యమైంది. మీవద్దేషాలు లెక్కించడం ఇండియాను పోగొట్టుకోవడమే అవుతుంది."

ఇండియా సమస్యను గూర్చి వర్చిల్, అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్ట్ జరిపిన అత్తర ప్రత్యుత్తరాలను కూడా ఇందులో ప్రచురించారు.

1942 లో బ్రిటిష్ ప్రభుత్వం చేసిన ప్రకటనను బారతజాతీయ కాంగ్రెస్ నిర్ద్వంద్వంగా తిరస్కరించడంతోటే బ్రిటిష్ రాజ్యాంగ వ్యవహారాల్లో ఒక రకమైన ప్రతిష్టంభన ఏర్పడింది. వరిగ్గా అలాంటి పరిస్థితి సమయంలో అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్ట్, ఆ సమస్యా పరిష్కారానికి మళ్ళీ ప్రయత్నం చేయవలసిందిగా బ్రిటిష్‌కు సూచన ఇందజేస్తూ రాసిన వ్యక్తిగతమైన ఈ లేఖ గ్రంథంలో సంకలనం చేశారు.

ఇజ్రాయిల్ ఎల్క్ట్రానిక్ విమానం తొలి పరీక్ష

కైరో, జూలై 10

ఇజ్రాయిల్ ఎల్క్ట్రానిక్ సూపర్ సోనిక్ విమానం తొలి పరీక్ష ఈరోజు టెల్‌అవీవ్ సమీపాన యుద్ధ రక్షణ దళం స్థావరంలో జరిగిందని ఇజ్రాయిల్ రక్షణ మంత్రి ప్రకటించారు.

ఈ విమానం 12 మంది ఆసీనులు వున్నారని ఆయన అర్‌అహరాం పత్రికకు రాసిన ఒక వ్యాసంలో పేర్కొన్నారు.

ఇజ్రాయిల్ ఎల్క్ట్రానిక్ విమానాలు ఇదివరకే అమెరికా ఇజ్రాయిల్‌కు అప్పగించిన ఆయన వివరించారు.

ఆర్డినెన్సు చేసినా భూ పోరాటం కొనసాగి తీరుతుంది

మద్రాసు, జూలై 9

భూముల ఆక్రమణను వ్యతిరేకంగా ఆర్డినెన్సు జారీ చేసినా, పోరాటం కొనసాగి తీరుతుందని తమిళనాడు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ యం. కళ్యాణసుందరం నేడిక్కడ స్పష్టీకరించారు.

"కమ్యూనిస్టులు ఆక్రమణలు అరికట్టేందుకు ఆర్డినెన్సు ప్రవేశపెట్టాలి" అని స్వతంత్ర వార్తా నాయకుడు రాజాజీ డి.యం.కె. ప్రభుత్వానికిచ్చిన సలహాను శ్రీ కళ్యాణసుందరం వ్యతిరేకించారు.

భూమిలేని పేదవారికి బద్దకత్తులుగా నిరా యంగా పంచాలని డి. యం. కె. వారన్నట్లయితే ఆ సలహాను పాటించదమ్మ, అలా కాక పేద వ్యవసాయదారులకు విలువైన మిగులుగా కల్పించాలని వారనుకుంటే, భూపరిమితిచట్టంలోని అవకతవకలన్నిటిని సరిదిద్ది పూర్తిస్థాయిలో అర్డినెన్సు జారీ చేయాలని శ్రీ కళ్యాణసుందరం అన్నారు.

20 గాలన్ల అరకు పట్టివేత

హైదరాబాదు, జూలై 9

నేడిక్కడ తల్లి విమద్దగా తయారు చేయబడుతున్న 20 గాలన్ల అరకును పోలీసు అధికారుల బృందం పట్టివేసింది.

అధికారులు 500 గాలన్ల విల్వ బెల్లంను నాశనం చేశారు. కాకినాడ నుండి వచ్చిన వార్తల ఆధారంగా ఇద్దరిని అరెస్టు చేశారు.

ఈ దాడికి ఎత్తైజ్ సూపరింటెండెంటు శ్రీ రాజేంద్రరావు నాయకత్వం వహించారు. ఈ కేసులను సాధారణకోర్టు, కాకినాడ సబ్ జడ్జి స్పెషల్ కోర్టులు పరిశీలిస్తున్నారు.

పక్కాలగడ్డలో కమ్యూనిస్టుల విజయం

పక్కాలగడ్డ, జూలై 9

కృష్ణాజిల్లా పక్కాలగడ్డ పంచాయతీకి నేడు ఎన్నికలు జరిగాయి. సర్పంచ్‌గా శ్రీ హనుమానుల వెంకటేశ్వరరావు తిరిగిఎన్నికైనారు. ఉపసర్పంచ్‌గా శ్రీ పాతూరి రామదాసుఎన్నికైనారు.

కమ్యూనిస్టు పార్టీతరపున పక్కాలగా శ్రీ రమణపల్లి వెంకటేశ్వరరావు, శ్రీ దాసరి శివరావు, కృష్ణమ్మ, శ్రీ బసవయ్య, శ్రీమతి మురాల కృష్ణకుమారి, శ్రీ పట్టా వెంకయ్య గెలుపొందారు.

జమీందారు వర్గం తన ధన బలాన్ని పట్టుపట్ల గ్రామంలోని భూస్వాములు నడుపుతూ ఇంతా ఉపయోగించి తన విజయ కృషి పక్కాలగడ్డ అమయాయులు తెలుగు పల్లెలు మాత్రమే దక్కాయి. (వి. వి.)

రూ. 3 కోట్ల బిలాయ్ ఉత్పత్తుల ఎగుమతి

భోపాల్, జూలై 8

గత నెలలో బిలాయ్ ఉక్కు కర్మాగారం రు 2.9 కోట్ల విలువగల ఇనుము, ఉక్కు ఉత్పత్తులను ఎగుమతి చేసిందని నేడుఇక్కడ అధికారయంగా ప్రకటించబడింది.

ప్రభుత్వ రంగంలోగల ఈ ప్రాజెక్టు స్వదేశీ విదేశీ అవసరమయ్యే ఉత్పత్తులతో సహా జూన్‌నెలలో మొత్తం రు. 12 కోట్ల విలువగల ఇనుము, ఉక్కు ఉత్పత్తులను విడుదల చేసింది.

సికింద్రాబాద్‌లో కొత్త పారిశ్రామిక శిక్షణా కేంద్రం

హైదరాబాద్, జూలై 10

సికింద్రాబాద్‌లో త్వరలో మరొక పారిశ్రామిక శిక్షణ కేంద్రాన్ని ఏర్పరచేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని నేడిక్కడ అధికారికంగా తెలిసింది.

ఈ ప్రాంతంలోని ప్రజల సౌకర్యం దృష్ట్యా ఆ నిర్ణయం తీసికోబడింది.

ప్రస్తుతం ముషీరాబాద్‌లోని పారిశ్రామిక శిక్షణా సంస్థ సికింద్రాబాద్ వాసులకు ఉపయోగకరంగా లేదు అందుచేత దానిని మూసివేయాలని నిర్ణయించారు.

సికింద్రాబాద్‌లోని పాత రేసుకోర్సుకు ఎదురుగానున్న 20 ఎకరాల స్థలంలో కొత్త ఐ. టి. ఐ. భవనం నిర్మిస్తారు. ఈ స్థలం సైనికాధికారులకు చెందినది. అందువలన ప్రభుత్వం వీరితో సంప్రదింపులు జరపగలదని తెలుస్తున్నది

ఇక్కడి భవనం నిర్మాణానికి రు. 3.50 లక్షలు అవుతుంది ముషీరాబాద్ ఐ. టి. ఐ లోని పరికరాలనే ఇక్కడ పెడతారు. ఆ భవనం నిర్మాణం పూర్తయ్యే వరకి ముషీరాబాద్ ఐ.టి.ఐ ని మూసివేస్తారు.

ఈ శిక్షణా కేంద్రంలో యువకులకై ఇంజనీరింగ్ నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్‌లను ప్రారంభించాలని ఒక ప్రతిపాదన ఉన్నది. ఇంకా మరికొన్ని ఇతర ట్రేడ్‌లను కూడా ఇక్కడ ప్రారంభించగలరని తెలుస్తున్నది.

వివిధ ట్రేడ్‌లలో శిక్షణ పొందేందుకు దాదాపుమంది బాధితులూ, బొందాలు, విశాఖ తదితర ప్రాంతాలకు పంపింతున్నారు.

క్రొత్త ఐ. టి. ఐ. ఏర్పరచిన తర్వాత దీని దక్కనే ఆర్టిజాన్ గిల్డ్ ఒకటి ఏర్పాటు చేస్తారు. ఇది రాష్ట్రపు చిన్నతరగతి పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యాన ఏర్పాటు అవుతుంది.

క్రొత్త ఐ. టి. ఐ. కి సాంకేతిక పరికరాలు, తదితరాలకై ప్రభుత్వం అప్పులిస్తారు.

విశాఖ జైల్లో 300 మంది నిరశన

(విశాలాంధ్ర విలేకరి)

విశాఖపట్నం, జూలై 9

విశాఖపట్నం జైల్లో నక్సలైట్ శేషు సంపర్కంగా నిర్బంధింప

భూ ఆక్రమణ పోరాటానికి సిద్ధంగా

ఆగస్టు 10 న రాష్ట్రవ్యాపితంగా ప్రజా ప్రదర్శనలు జరపండి

పత్రికా గోష్ఠిలో శ్రీ తమ్మారెడ్డి పిలుపు

హైదరాబాద్, జూలై 9

ఆగస్టు 15 నుండి ప్రారంభిందబోవున్న భూ ఆక్రమణ పోరాటానికి సన్నాహంగా పెద్దయెత్తున ప్రజలను సమీకరించేందుకు అన్ని సిద్ధాంతాలను. పక్షాలలో నూ ఆగస్టు 10 వ తేదీన ప్రజా ప్రదర్శనలు సరళి నిర్వహించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి నేడు రాష్ట్రంలోని గ్రామిక ప్రజలందరికి విజ్ఞప్తి చేసింది.

భూస్వాముల ఆక్రమణ అధీనంలో వున్న ప్రభుత్వ ఇంజను భూములు, పారెస్టు ఇంజను భూముల ఆక్రమణకు యిటీవల జరిగిన సమితి సమావేశంలో పోరాట కార్యక్రమాన్ని రూపొందించారు.

ఎక్కువ సందర్భాలలో భూస్వాములు తప్పుడు పద్ధతులద్వారా భూములను ఆక్రమంగా ఆక్రమించుకుని వున్నారు.

పోరాటంలో ముఖ్యమైన అంశం ఏమిటంటే హైదరాబాద్ కిందట్లోవున్న జిల్లా క్షేత్రాలకి చెందిన 500 ఎకరాలను ఆగస్టు 15 న ఆక్రమించుకోవటం: జిల్లాస్థాయి ఆక్రమణ కు రాష్ట్ర పార్టీ అగ్ర నాయకులు, పార్టీ అధికారిక నాయకులు నాయకత్వం వహిస్తారు. తాను సంపాదించిన గుప్త దళాన్ని సిద్ధంగా ఉలాయణిలో పెట్టేందుకు ఒక రాష్ట్రం తరువాత మరొక రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకి దొర బయలుదేరి రాష్ట్రదేశంలోని ప్రజల గుప్త పెట్టబడిదారులకు వ్యతిరేకంగా అఖిలభారత స్థాయిలో ప్రారంభించిన ఉద్యమంలో భాగంగా ఈ ఆక్రమణ జరుగుతుంది.

మరొక 'ఛాంపియన్'లో నిజాంకు వున్న 100 ఎకరాల భూమిని ఆగస్టు 15 వ తేదీన ఆక్రమించుకుని, నగరంలోని భూమిలేని పేదలకు అందచేస్తుంది.

భూ ఆక్రమణ పోరాటంలోని ముఖ్యమైన అంశాలను రాష్ట్ర సమితి సహాయకార్యదర్శి తమ్మారెడ్డి సత్యనారాయణ, రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. యల్లమందారెడ్డి యీ రోజు ఇక్కడ జరిగిన విలేకరి గోష్ఠిలో వివరించారు. పారెస్టు ఇంజను భూములతో కలసి ప్రభుత్వ ఇంజను భూములు 50 లక్షల యకరాలు వున్నాయని వారు పేర్కొన్నారు. 20 లక్షల యకరాల భూమిని పంచటం జరిగిందని రాష్ట్రప్రభుత్వం చెపుతున్న కబుర్లు వట్టి బూటకమని, ఇంజను భూములను స్వాధీనం చేసుకున్నవారిలో ఎక్కువమంది పెద్ద భూస్వాములు, మంత్రుల సమీప బంధువులు వున్నారని వారు పేర్కొన్నారు.

పెద్ద భూస్వాములు ఆక్రమించుకున్న భూములు వారే వుండుకునేందుకు లోగడ సాగువారికు అనేక సందర్భాలలో దినామి పట్టాలను యివ్వటం జరిగింది.

గత సంవత్సరం ఉద్యమం సందర్భంగా ఆక్రమించుకున్న ఒక ఆకు ఎడుపేల ఎకరాల ప్రభుత్వ ఇంజను భూములలోను, పారెస్టు ఇంజను భూములలోను విత్తనాలు నాటటం ప్రస్తుత పోరాటంలో మొదటి లక్ష్యం.

రెండవ లక్ష్యం ఏమిటంటే అనేకమంది వద్దతుల ద్వారా పట్టాలు సంపాదించి ఆక్రమంగా భూములు ఆక్రమించుకున్న భూస్వాముల ప్రభుత్వ ఇంజ్లను, పారెస్టు ఇంజర్లను ఆక్రమించుకుంటారు.

ప్రభుత్వ భూములను చట్ట వ్యతిరేకంగా ఆక్రమించుకున్న భూస్వాములను తొలగించటం జరుగుతుందని ప్రభుత్వం చేసిన ఉత్తర్వును అమలు పరచటంలో జాప్యం చేస్తున్నందుకు కమ్యూనిస్టు సమితి ప్రభుత్వాన్ని విమర్శించింది.

రామన్నపేట తాలూకాలో మంత్రి శ్రీపుత్ర శోత్తమరెడ్డి 500 ఎకరాల పలవంతమైన భూమిని ఆక్రమించుకున్నారని రాష్ట్ర పార్టీ గుర్తించింది. ఈ భూములనుండి మంత్రిని తొలగించి, ఆ భూములను వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు యివ్వటం ప్రభుత్వం విధులనుండని రాష్ట్ర సమితి పేర్కొన్నది. అదేవిధంగా నల్లగొండ జిల్లా 3000 ఎకరాల లంకభూములను ఆక్రమించుకున్నారు. ఈ సందర్భంలో ప్రభుత్వం ఆయన భూములనుండి తొలగించలేదు.

మూడవ లక్ష్యం ఏమిటంటే హైదరాబాద్ శివార్లలో వున్న జిల్లా క్షేత్ర భూములను నిజాంకు చెందిన 100 ఎకరాల ఇండ్ల స్థలాలను ఆక్రమించుకోవటం.

తమ ఇండ్లస్థలాలకొరకు పట్టణప్రాంతాలలోని ప్రభుత్వ భూములను ఆక్రమించుకునేందుకు భూమిలేని పేదలను అన్ని పట్టణాలలో సమీకరించటం నాలుగవ లక్ష్యంగా వుంటుంది.

ఆక్రమించుకున్న భూములన్నింటికి పట్టాలు సాధించేందుకు తహశీల్ కార్యాలయముముందు అక్టోబరులో పికెటింగ్ జరిపేందుకు సన్నాహాలను సమీకరించటం ఐదవ లక్ష్యంగా వుంటుంది.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పోరాటానికి స్వయంగా కమ్యూనిస్టుపార్టీ, వ్యవసాయ కార్మికసంఘం, రైతుసంఘం నాయకులు నాయకత్వం వహిస్తారు.

ఈ పోరాటాన్ని నడిపేందుకు కార్యాచరణ కమిటీని ఎన్నుకు చేశారు.

ఆ కమిటీలో శ్రీయుతులు యస్. రాజశేఖరరెడ్డి, తమ్మారెడ్డి సత్యనారాయణ, కె. యల్లమందారెడ్డి, కె. సుబ్బారావు, రాజ బహదూర్ గౌడ్ లు, వుంటారు. కమిటీ కన్వీనర్ గా శ్రీ కె. యల్లమందారెడ్డి వుంటారు.

ఎస్. ఎస్. పి. లో వైరుధ్యాల తీవ్రత

[ఐ. పి. ఎ]

పాట్నా, జూలై 9

యస్. యస్. పి నాయకులు శ్రీ రామ్ నారాయణ్, శ్రీ రామ్ సేవక్ యాదవ్ (సెంట్రల్ పార్లమెంటరీబోర్డు చైర్మన్)లపై ఎస్.ఎస్.పి. లోని ఒకవర్గం నాయకులు కలిసికట్టుగా క్రమశిక్షణారాహిత్యం తీసుకోవాలని డిమాండ్ చేసినట్లు తెలుస్తున్నది.

జూలై 17, 18 తేదీల్లో బెంగుళూరులో జరగబోయే యస్. యస్. పి. జాతీయ కమిటీ సమావేశంలో వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవలసిందిగా డిమాండ్ చేసే వచ్చునని భావిస్తున్నారు.

శ్రీయుతులు రామ్ నారాయణ్, రామ్ సేవక్ యాదవ్‌లు పార్టీ క్రమశిక్షణ పుల్లంఘించినందు అధికారపూర్వకంగా తాము జరుపు చేయగలమని యస్.యస్.పి లోని ఒకవర్గం వారిస్తున్నది.

జూలై 14 వ తేదీన దక్షిణాయన మంత్రి వర్గానికి వ్యతిరేకంగా జరిగే ఓటింగులో పాల్గొనాలని పై ఇద్దరు నాయకులు తమ గ్రూపుకు చెందిన లోక సభ్యులకు సంకేతాలు ఇచ్చారని వారి ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు.

అయితే యస్. యస్. పి. జాతీయకమిటీలోని మధుదండవతే గ్రూపు రాజనారాయణ్ గ్రూపుకు సమిహితంగా వుంది. కాబట్టి ఇప్పటి పరిస్థితుల్లో, యస్.యస్.పి. మళ్ళా విభజన జరగవచ్చునని భావిస్తున్నారు.

500 లీటర్ల దొంగసారా పట్టివేత

హైదరాబాద్, జూలై 8

నేడిక్కడ 500 లీటర్ల దొంగసారా రవాణా చేస్తున్న కారును, ఎక్సైజు సిబ్బంది పట్టివేసింది.

హైదరాబాద్ డిస్టిలరీ డిప్యూటీ ఎక్సైజ్ కమిషనర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ గౌసుల సిబ్బందికి నాయకత్వం వహించారు.

కోనసీమలో సమితి అధ్యక్షుల ఎన్నికల సంరంభం

తల్లక్రిందులు కానున్న మంత్రి రామలింగరాజు నిర్ణయాలు

అంబాజీపేట, జూలై 9

తూర్పుగోదావరిజిల్లా కోనసీమలోని సమితి అధ్యక్షుల ఎన్నికలపై సర్పంచులు సమావేశాలు జరిపి కొందరిని నిర్ణయించుకొన్నారు.

కొత్తపేట సమితిలోని 33 మంది సర్పంచులకుగాను 28 మంది సిండికేటు కాకినాడకు చెందిన శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు నివాసగృహంలో సమావేశమయ్యారు.

శ్రీయుతులు ఎం. వి. యస్. సుబ్బరాజు, ముత్యాల సుబ్బారాయుడు దీరాల రామసుందరరెడ్డి, మార్కపల్లి సుబ్రహ్మణ్యం, ఆదంపల్లి సత్యనారాయణతో శ్రీ సుబ్బరాజు అధ్యక్షులుగా ఒక కమిటీ ఏర్పడింది. రామన్నపేట సమితి ఎన్నికలలో సమితి అధ్యక్ష అభ్యర్థిని కోనసీమ సర్పంచులు ఎన్నుకొనేందుకై ఈ కమిటీ ఏర్పడింది.

అదే రోజు దాదాపు అదే సమయంలో సుమారు 10 మంది సర్పంచులు దేవాలయాల మంత్రి కోర్కెపై పెనుగెళ్ళరంలో సమావేశమైనట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

అమలాపురం సమితి అధ్యక్ష స్థానానికి అభ్యర్థిగా భీమవల్లి సర్పంచ్ శ్రీ నరంగు సుబ్రహ్మణ్యేశ్వరరావును మెజారిటీ సర్పంచులు ఖరారు చేసినట్లు, ఆయన ఏకగ్రీవంగా ఎన్నికవుతారని తెలుస్తున్నది.

ముమ్మిడివరం సమితి అధ్యక్షస్థానానికి అభ్యర్థిగా గెద్దనపల్లి సర్పంచ్ శ్రీ ఉదంరాజు చిరంజీవిరావును మెజారిటీ సర్పంచులు నిర్ణయించినట్లు చెప్పబడుతున్నది.

రాజోలు, పి. గన్నవరం సమితుల అధ్యక్ష స్థానాలకు అభ్యర్థులుగా మంత్రి రామలింగరాజు సోదరుడు ఆర్. భీమరాజు, వి. వి. ఎస్. సత్యనారాయణమూర్తిను మంత్రి కోర్కెపై నిర్ణయించినట్లు తెలియవచ్చింది. ఈ నిర్ణయాలు ఏకగ్రీవం, తుదినిర్ణయం కాదనే మాటలు వినవస్తున్నాయి.

వి. వి. సత్యనారాయణమూర్తి వ్యతిరేకులు 18 సర్పంచుల మద్దతుతో మంత్రి రామలింగరాజు తీర్పును (కోర్కెను) తల్లకిందులు చేయనున్నట్లు తెలుస్తున్నది.



రవీంద్ర భారతిలో 'మిథిలాభం' నృత్య నాటిక ప్రదర్శన సందర్భంగా మంత్రి శ్రీమతి కోడామిత్ర ప్రసంగిస్తున్న దృశ్యం

మంత్రిపై మహిళా సేవా మండలి సందర్శన

మచిలీపట్నంలో

మచిలీపట్నం, జూలై 8

మచిలీపట్నం మహిళా సేవామండలిని ఈనెల 3వ తేదీన మహిళా సంక్షేమశాఖా మంత్రి శ్రీమతి కోడామిత్రి సందర్శించారు.

బూరిపాలెం పెంపొందించేందుకు, మహిళల ఆర్థిక ఔన్నత్యానికై పథకాలను అమలు జరపాలని మహిళా సేవామండలి సభ్యులకు మంత్రిజీ సలహా చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంక్షేమబోర్డు చైర్మన్ శ్రీమతి రత్నమ్మ, ఎ. ఎ. సి. సి. మహిళా విభాగం కన్వీనరు శ్రీమతి కర్మ మాట్లాడారు.

మహిళా సేవామండలి ఉపాధ్యక్షురాలు స్వాగతం చెప్పారు. శ్రీమతి కె. సీతారావమ్మ వందన సమర్పణ చేశారు.

ఈ నెల 4 వ తేదీన మంత్రి స్థానిక చిల్డ్రన్స్ హోంను సందర్శించారు.

మద్దూరి హనుమంతరావు మృతి

రాజమండ్రి, జూలై 9

మెయిన్ పత్రికా విలేకరి శ్రీ మద్దూరి హనుమంతరావు జూలై 6 వ తేదీన మృతి చెందారు. వీరి వయస్సు 61 సంవత్సరాలు. వీరికి భార్య, ముగ్గురు మగపిల్లలు, ఒక ఆడపిల్ల గలరు.

శ్రీ హనుమంతరావు స్థానిక ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా వున్నారు. వీరు మంచివక్తలు. హనుమంతరావు మరణవార్త వినగానే పట్టణంలో పలువురు సమీక్షలు. పత్రికల వారు వెళ్ళి వారి కటుంబానికి సంతాప సానుభూతులు అందజేశారు.

లారీ బోల్తాపడి ముగ్గురు దుర్మరణం

ధర్మ, జూలై 9

ఖమ్మంజిల్లా సూర్యాపేట తాలూకా ధర్మ నుండి అడుదాక సంతకు వెళ్తున్న లారీ (ఎ. డి. టి. 682) ఎదురు సమీపాన బోల్తా పడి, అక్కడికక్కడే ముగ్గురు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు. ఈ నెల 6 వ తేదీన ఈ దుర్ఘటన జరిగింది.

మరో నలుగురికి బాగా గాయాలు తగిలాయి. గాయపడిన వారిని ధర్మ ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చినారు.

లారీ డ్రైవర్ మారిపోయి వున్నాడు. ఆ లారీలో బియ్యం, చిల్లర సామానులు కొన్ని వున్నాయి. ఈ లారీలో సుమారు 25 మంది సంతకు పోయే వారున్నారు.

రేడియో

ఆదివారం జూలై 12

శక 1892 ★ ఆషాఢ . 21

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని. ఆధ్యాత్మ రామాయణ కీర్తనలు; 6.40 అం. వా: 6.45 సూక్తి ముక్తావళి; 6.50 పొలం పనులు; 7.00 తె. వా: 7.15 సంగీతకణ సమర్పణలు; 7.30 హై. రిలే; 7.45 హిందీ పాఠము; 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 'యువ భారతి'; 9.00 బొమ్మరిల్లు; 9.45 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 చిత్ర తరంగిణి- 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 రంగవల్లి; 1.30 ఆం. వా: 1.40 పనికి వంటలు; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన; 2.01 వి. రామచంద్రరావు - వయలిన్; 3.00 రెండు నాటికలు - కాగితం పూలు; 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 ఎస్. బాలచందర్ వీణ; 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 ఆం వా: 6.05 ప్రాం. వా: 6.15 'లవ కుశ'; బుర్రకథ; 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం; 6.30 'లవ కుశ' - బుర్రకథ; 7.00 తె. వా: 7.15 వంట నీయలు; 7.45 యువభారతి; 8.15 నాటిక; 8.45 హిం. వా: 9.00 ఆం. వా: 9.15 రాగం-తానం-పల్లవి 10.00 హై. రిలే; 10.30 ఆం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)

ఉదయం: 6.25 వందేమాతరం; 6.30 భక్తిరంజని; 7.00 తె. వా: 7.15 సంగీత కణ; 7.30 అమరవాణి; 7.45 స్తుతిమాల; 7.55 సూక్తిముక్తావళి; 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 యువభారతి; 9.00 జరదా సత్యాదేవి; 10.00 వాతావరణసూచన ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 రంగవల్లి; 1.30 ఆం. వా: 1.40 చిత్రమీమ; 1.50 తె. వా: 2.00 వాతావరణసూచన, చిత్రమీమ; 2.15 బాలవినోదం; 3.00 రెండు నాటికలు - కాగితం పూలు, ఆశల ప్రేమలేఖ; 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 ప్రసార విశేషాలు; 6.00 ఆం. వా: 6.05 ప్రాంతీయ వార్తలు; 6.15 ఉ. వా: (హైదరాబాద్ - కడపటి మాత్రమే) 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం; 6.30 గ్రామసీమలు; 7.00 తె. వా: 7.15 మీకు కోరిన పాటలు; 7.45 వి. రిలే; 8.15 నాటిక; 8.45 ఈ మనుషులు; 8.50 ఉర్దూమీయస్థలాలు: ఓరుగల్లు-వనంగం 9.45 హిం. వా: (కడప . విశాఖపట్టణాలకు మాత్రమే); 9.00 ఆం. వా: 9.15 రాగం, తానం, పల్లవి; 10.00 ధ్యాన గీత; 10.30 ఆం. వా: 10.35 వాతావరణ సూచన, జన గణ మన, ప్రసార సమాప్తి.

అభివృద్ధిపథంలో బర్మా పయనం

[బర్మా విప్లవ కౌన్సిల్ అధ్యక్షుడు నెవిన్ భారత పర్యటనను పురస్కరించుకుని, బర్మా పరిస్థితులను వాఠకుల సౌకర్యార్థం యీ క్రింద యిస్తున్నాం.-సం.]

ఇరవై రెండు సంవత్సరాల బర్మా స్వాతంత్ర్యాన్ని రెండు దశలుగా విభజించవచ్చును.

1948 జనవరి 4 వ తేదీన బ్రిటిష్ యూనియన్ జాక్‌ను తొలగించి, బర్మా యూనియన్ పతాకాన్ని ప్రతిష్ఠించిననాడే తొలిదశ ప్రారంభమైంది.

అప్పటి నుండి మార్చి 1962 వరకు బర్మాను జాతీయ పెట్టుబడిదారులు, భూస్వాములు పాలించారు. 1962 మార్చి లోనే అధ్యుదయ, దేశభక్త సైనిక అధికారులు అధికారాన్ని స్వాధీనం చేసుకుని, జనరల్ నెవిన్ నాయకత్వం క్రింద విప్లవ కౌన్సిల్‌ను నెలకొల్పారు. ఆ కౌన్సిల్ పెట్టుబడిదారీసంస్థల స్వాధీనపెట్టి, 'సోషలిజానికి బర్మా పంథా' అనే వినూత్న పద్ధతిని ఆరంభించారు.

సమూలమైన ప్రణాళికాబద్ధ సామాజిక ఆర్థిక, రాజకీయ సంస్కరణలను కొనసాగించాలని నిర్ణయించుకున్నట్లు గత ఏడు సంవత్సరాలుగా స్పష్టమైంది. విదేశీ పెట్టుబడిని నిషేధించారు. పట్టణ జాతీయ పెట్టుబడిదారులపై పన్నుదెబ్బ తీశారు. ప్రభుత్వ ఆర్థికరంగం సుమారు నాలుగిందట ఐదువంతుల వరకు భారీ పరిశ్రమలకు, సూడింట ఐదు వంతుల వరకు ఉత్పత్తి పరిశ్రమలకు విస్తరించింది.

అభివృద్ధి కృషి

గ్రామీణ ప్రాంతాల్లోని భూస్వాములు, వర్తకులు, వడ్డీ వ్యాపారస్తులు పరిస్థితులు తీవ్రంగా బలహీనపడుతున్నాయి. నాగుకు లాయకైన భూమిలో సుమారు మూడవవంతు భూమి పేద రైతాంగానికి, భూమిలేని పేద రైతాంగానికి పంపిణీ చేయబడింది. భూమిదున్నేవారికి ప్రభుత్వం అప్పులు, ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ పనిముట్లు సరఫరా చేయడంద్వారా ప్రభుత్వం పెద్దయెత్తున సహాయ పడింది. విద్యా, ప్రజారోగ్య వ్యవస్థలు అభివృద్ధిపథంలో ప్రత్యేక శ్రద్ధ వహించారు.

బర్మాలో నూతన జీవితాన్ని నిర్మించే నిమిత్తం కార్మికులు, రైతాంగం ఎక్కువగా క్రియాశీలమైన పాత్రను నిర్వహించవలసిన నేటి బర్మా పరివర్తన కాలం. అత్యధిక సంఖ్యాక పరిశ్రమలలోను, అన్ని గ్రామాలను నెలకొల్పబడిన రైతు, కార్మిక కౌన్సిళ్ళలో వేల సంఖ్యలో ప్రజలు చేరారు.

బర్మా సోషలిస్టు ప్రోగ్రాం పార్టీని, గ్రామిక ప్రజా సంస్థగా మార్చాలని, బర్మా నాయకులు వాంఛిస్తున్నారు.

పాతవ్యవస్థను నాశనంచేసి, నూతన జీవితాన్ని నిర్మించడంలో బర్మావాసులు అనేక ఆటంకాలను, కష్టాలను ఎదుర్కొంటున్నారు. బర్మా సామాజిక, ఆర్థిక నిర్మాణంలోను, ప్రజా జీవన పరిస్థితుల్లోను అత్యంత ప్రధానమైన మార్పులు తీసుకువచ్చారనడంలో ఏమాత్రం సందేహంలేదు.

అభివృద్ధినిరోధకుల కుట్రలు

అంతకంతకు తమ సామాజిక ప్రాధాన్యత కుదించుకుపోవటంతో దేశీయ అభివృద్ధి నిరోధకశక్తులు ప్రస్తుతం ఉద్రిక్తతను సృష్టిస్తున్నారు. నూతన ప్రభుత్వం కృషికి అడ్డుగిలే విషయంలో, బయటికి వెళ్ళగొట్టబడిన దోపిడీ వర్గాల వారు ఏమాత్రం వెనుకాడడంలేదు. దేశాన్ని విడిచి బయటకు వెళ్ళిపోయిన అభివృద్ధి నిరోధకులు, తిరుగుబాటు దర్యాప్తును ఉధృతం చేస్తున్నారు. ఇప్పుడు థాయిలాండ్‌లో నివసిస్తున్న మాజీ ప్రధానమంత్రి యూసూ విషయంలో ప్రత్యేకించి యిది వర్తిస్తుంది.

దేశంలో వివిధ ప్రాంతాలలో వుండి తమ దుర్యత్నం కొనసాగిస్తున్న సాయుధ తిరుగుబాటు దళాలు మూలంగా బర్మా జాతీయ ప్రయోజనాలకు ఎంతో నష్టం జరుగుతోంది. అటవీక ప్రజలలో పాన్, కరెన్, కెరెన్, కిన్న వేర్పాటు వాదులు ఫ్యూడల్ భూస్వాములు, సంస్థల నాయకత్వం వహించి "అతివాద" వివాదంతో వారిని నడిపిస్తున్నారు. వీరిలో కొంతమందికి సామ్రాజ్యవాదులు ఆర్థికంగా సహాయ సహకారాలు యిచ్చి, తమ ఆదేశాల క్రింద పని చేయించుకుంటున్నారు. మరికొందరు - నాయకత్వ వాంఛతో, విదేశశక్తుల ప్రోత్సాహంతో పనిచేస్తున్నారు. పెట్టుబడిదారీయేతర అభివృద్ధి ఎంతకొదేలాన్ని నుండుకు తీసుకుపోవడమన్న ప్రస్తుత ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే యీ పోరాటం, బర్మా జాతీయ ప్రయోజనాలకు పూర్తి వ్యతిరేకం.

బర్మా జాతీయ స్వాతంత్ర్యాన్ని, దాని సామాజిక అభివృద్ధిని పటిష్టపరచేందుకు నూతన బర్మా చేపే కృషిని పై దుర్యత్నాలు కొంతవరకు మందగించేస్తాయి కాని ఆ శక్తులు బర్మా అభివృద్ధిని నిలిపివేయలేవు. బర్మాలో కొనసాగుతున్న సామాజిక అభివృద్ధి పైన, మంచి భవిష్యత్తుకోసం బర్మా ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని వున్నారు.

పురోగమనానికి సంసిద్ధత

నాల్గవ ప్రణాళిక సమకూర్చేదదే. మనలకు అది ధరల నిలుకడ, సాంఘిక న్యాయములో బాటు అభివృద్ధిని చేకూరుస్తుంది.

ఆహార ధాన్యాలకొరత 1967వ సంవత్సరములో మనకు తీవ్రంగా ఏర్పడింది. అయితే 1974 నాటికి వీటి దిగుమతికి స్వస్తిచెప్పి, ఎగుమతి కూడా చేస్తాము.

భారతదేశ దారుణ్యత దాని ప్రజల విశ్వాసానికి తోడ్పడే వ్యవసాయ రంగము, పరిశ్రమలు, సేద్యపు నీటి సౌకర్యము, విద్యుచ్ఛక్తి, రవాణా సౌకర్యము, వైజ్ఞానిక, సాంకేతిక శాస్త్రములలో నిండి వుంది.

నాల్గవ ప్రణాళిక పెట్టుబడి. మూడవ దానికన్న రెండురెట్ల కంటె అధికంగా వుంది.

ప్రణాళికా వ్యయము

	మూడవ ప్రణాళిక 1961-66	నాల్గవ ప్రణాళిక 1969-74
	కోట్ల రూపాయలలో	
ఎ. ప్రభుత్వరంగము	7,500	15,902
కేంద్రము	3,600	8,871
రాష్ట్రాలు	3,725	6,606
కేంద్ర పాలిత ప్రాంతాలు	175	425
బి. ప్రైవేటు రంగము	2,900	8,980
మొత్తము	10,400	24,882

పదండి, ప్రణాళికతో మనమూ పురోగమిద్దాం

ఫిల్మ్ సిటీ

విశాలాంధ్ర

1970 జూలై 11 శనివారం

రుమేనియా - సోవియట్ ఒప్పందం

సోవియట్ రుమేనియా ప్రభుత్వాలు రెండూ ఒక స్నేహ ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఉభయ దేశాలు, తమ స్వాతంత్ర్య, సార్వభౌమత్వాలను కాపాడు కుంటూనే, ఏ ఒక్క దేశంమీద సైనికదాడి జరిగినా పరస్పరం సహాయం చేసుకోటానికి ఈ ఒప్పందంలో అంగీకరించారు.

ఈ ఒప్పందం పూర్తి సమానత్వ ప్రాతిపదికపై జరిగింది. ఐనా దీంతోరుమేనియా స్వాతంత్ర్యం భంగపడినట్లు కొన్ని వర్గాలు చేస్తున్న ప్రచారంచూస్తే, ఆశ్చర్యం కలుగుతుంది.

తూర్పు యూరప్ సోషలిస్టు దేశాలకు, సోవియట్ యూనియన్‌కూ మధ్య ఏదో విధమైన విభేదాలు కల్పించాలనేది సామ్రాజ్య వాదుల ప్రచారంలో ఒక భాగం. కొన్ని కొన్ని స్వల్ప విషయాలపై ఆయా దేశాల వైఖరులలోగల వ్యత్యాసాన్ని పెంచి పెద్దది చేయాలనేది కూడా వీరి యత్నం.

బహుశా ఈ యత్నం విఫలమై, రుమేనియా, సోవియట్‌లు స్నేహ సహకార ఒప్పందం చేసుకోవటం ఈ వర్గాలకు కంటకంగా వుండవచ్చు.

కాని ప్రపంచ శాంతికాముకులందరికీ ఈ ఒప్పందం ప్రత్యేకించి హర్షదాయకం.

ఏమంటే పశ్చిమాసియా సంక్షోభం పరిష్కారం కాలేదు. ఈ సమస్య పరిష్కారానికంటూ కొన్ని సూచనలు చేస్తూనే, అమెరికా ఇజ్రాయిల్‌కు చాటుమాటుగా ఫాంటమ్‌జెట్ విమానాలను అందజేస్తున్నది. సోవియట్‌తో సూటిగా తలపడవలసి వస్తుందంటూ నిక్సన్ బెదిరిస్తున్నాడు. ఈజిప్టు వర్గాలు నిరాకరించినప్పటికీ, సోవియట్ మిస్సైలీ నిపుణులు ఈజిప్టులో వున్నారంటూ, ఇజ్రాయిల్ వర్గాలు పదేపదే దుష్ప్రచారం చేస్తున్నాయి.

పశ్చిమాసియా పరిణామాలిలా వుంటున్న సమయంలోనే, చైనా, సోవియటుతో సరిహద్దు సమస్యపై ఏదో ఒక రభస సృష్టించటానికి ప్రయత్నిస్తున్న విషయమూ మరచిపోరాదు.

ఇట్టి పరిస్థితులలో, తూర్పు యూరప్ సోషలిస్టు దేశాలకు, సోవియట్ యూనియన్‌కు మధ్య ఘనిష్ఠ స్నేహ సంబంధాలు పరస్పర సహకారం ఏర్పడటం, సోషలిస్టు వ్యవస్థ పటిష్ఠతకు అవసరం. సామ్రాజ్యవాదుల యుద్ధ పన్నాగాలను ఓడించటానికి అవసరం. మరో ప్రపంచ యుద్ధం రాకుండా నివారించడానికి అవసరం.

సోవియట్ యూనియన్ ప్రపంచ శాంతి స్థాపన శక్తులలో ప్రథమ గణ్యం. అమెరికన్ సామ్రాజ్యవాదులయుద్ధోన్మాదచర్యలను ప్రతిఘటిస్తూ, మూడో ప్రపంచ యుద్ధ వివారమణకు కృషిచేస్తున్న అగ్రరాజ్యం. ఇట్టి సోవియట్ యూనియనకు పొరుగున వున్న తూర్పు యూరప్ సోషలిస్టు దేశాలకు స్నేహసంబంధాలు వృద్ధి కావటం, ప్రతి భారతీయుడు హర్షించవలసిన అంశం.

ఏదో విధంగా సోవియట్ యూనియన్ చిక్కుల పాలు కావాలని కోరుకునే వారికి మాత్రమే ఈ వార్త [illegible] భంగం కలిగిస్తుంది. ఈ వర్గాలు, తమ సోవియట్ వ్యతిరేకత ద్వారా ప్రపంచశాంతి శక్తులకు కూడా హానికల్గించే ప్రచారం చేస్తున్నారనేది గమనించవలసిన అంశం.

పశ్చిమ బెంగాల్లో

రాష్ట్రపతి పాలనపట్ల ప్రజల వైముఖ్యం

పదిన గవర్నరు సంహాదార్లు ఎవరికీ రాజీయాలతో సంబంధం లేకపోవడం, వాస్తవంగా పశ్చిమ బెంగాల్ అర్థవ్యవస్థమనది చెప్పుకోవాలి..... వ్యక్తికలోపడే వారి పేర్లపై వారి భవిష్యత్తు ఆధారపడివుండదు..... అందుచేత, వారు తమ పనులను సుదూరంగానే చేసుకుపోగలుగుతారు..... మంత్రులకు అసాధ్యమైన పనులు ప్రభుత్వంలోని ప్రతి విషయమూ వీరికి బాగా తెలిసివుండడంవల్ల, వీరు చాలా సులభంగా చేసేస్తారు" అని కాంగ్రెసు అధినాయక దినపత్రిక జాగాంతర్ ఎడిటరు జూన్ 8 వ తేదీన రాశాడు.

ప్రచారం అవసరం లేని వ్యక్తులను యీ విధంగా ప్రచారం చేస్తూంటే, అంతా నవ్వుకుంటారు. అధికారంలో వున్న ఈ విరంకుశ అధ్వైతులు, ప్రత్యేక స్థానాలకోసం మోసాలు చేస్తూ, యితరుల అధికారాలను లాలనుండి [illegible] పడుతూ, న్యూఢిల్లీలోని వివిధ విరంకుశాధికార ముఠాలతో కలుస్తూ, సహకారంయివ్వమని బెదిరించేవారితో, సలహా సంఘాన్ని ఏర్పరచిన ఎద్దరిని అంత తొందరగా ఎవరూ మర్చిపోలేరు.

అయితే, మంత్రులకు అసాధ్యమైన పనులను అధ్వైతి ప్రభుత్వం సాధ్యమయేట్లు చేస్తున్న విషయాన్ని విలేకరితోబాటు మనం కూడా అంగీకరించక తప్పదు, అధ్వైతి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య గల సంబంధాల విషయం చెప్పి, ప్రభుత్వాన్ని యిబ్బంది పెట్టడంచుట్టేలేదు అయితే ప్రభుత్వ యంత్రాంగంలోనే ఒకరికి, యింకొకరికి మధ్య సంబంధాలు ఎలా వున్నాయన్న అంగానికి మాత్రమే పరిమితం అవుతాను.

కొన్ని ఘటనలను యీ క్రింద యిస్తున్నాను.

జైలరుచే జైలు డాక్టర్‌కు ఖైదు

అధికారం, అంటే ప్రభుత్వం చేతిలో జైళ్లు వగైరాలతో సహా సాయుధ బలగాలతో కూడిన ప్రత్యేక సంస్థలు వుంటాయని లెనిన్ చెప్పలేదా? ఇక్కడి అలిపూర్ సెంట్రల్ జైల్లో జూన్ 8 వ తేదీన ప్రధానాధికారి జైలరు, నాయుడులైన తన క్రింది ఉద్యోగులతో కలిసి, జైలు చీఫ్ మెడికల్ ఆఫీసర్‌ను రెండు గంటలపాటు జైల్లో నిర్బంధించాడు. ప్రధాన్యమిక పద్ధతుల్లో ఆకస్మికంగా చేయడానికి మెడికల్ ఆఫీసరు ప్రయత్నించగా జైలరు పై దన్నుకు పూనుకున్నాడు.

కాంట్రాక్టర్లు సరఫరా చేసే ఆహార పదార్థాలు బాగులేనందుకు యీ వివాదం ఏర్పడింది. ఖైదీలకు నాసిరకం ఆహారపదార్థాలు సప్లయి చేసేందుకు వీలుగా, కంట్రాక్టర్లు జైలు అధికారులకు లంచాలు ముట్టచెబుతారనే విషయం ప్రతి ఖైదీకీ తెలిసినదే.

జైలు చీఫ్ మెడికల్ ఆఫీసరుకు, తన జూనియర్ మెడికల్ అధికారిద్వారా ఒక ఖైదీ వద్దనుండి ఒక ఫిర్యాదు వచ్చింది. దానిపై విచారణకు ఆ ఫిర్యాదును జైళ్ళ ఐ. జి. వద్దకు తీసుకుపోవాలని భావించాడు. ఆ ఫిర్యాదును తనకు యివ్వమని జైలరు కోరగా, చీఫ్ మెడికల్ ఆఫీసరు అందుకు నిరాకరించడంతో, జైలరు ఆయనను, ఆయన క్రిందిఅధికారి జైలులో నిర్బంధించాడు. రెండు గంటల తర్వాత. ఐ. జి. జోక్యం చేసుకున్న మీదట, వారిద్దరినీ విడిచిపెట్టాడు.

పోలీసు హత్య

జూన్ 16 వ తేదీన కలకత్తాకు చెందిన మధ్యలో వున్న ఒక అనారోగ్య పరిశోధనశాలలో పోలీసును ఒక నందుతో ఎవరో పట్టపగలు హత్యచేశారు. ఇందుకు దార్యతను నక్సలైట్లమీదికి పోలీసులు పెట్టుబడిదారుల పత్రికలు నెట్టాయి. కాని, ఎవరినీ యింతవరకు అరెస్టు చేయలేదు. హంతకుల్ని గురించి ఎవరూ సమాచారం అందచేయలేదని పోలీసు కమిషనరే అంగీకరించాడు. ఈ హత్యలో పోలీసులకు కూడా భాగస్వామ్యం వున్నట్లు తెలుస్తోంది. పదిహేను రోజులలో మధ్యలో వున్న యిద్దరు పోలీసులు హత్య చేయబడడంతో, పోలీసు వర్గాల్లో పై నమ్మకం బలపడుతోంది.

ఐక్యసంఘటన ప్రభుత్వంవుండగా, దుర్గాపూర్‌లో విద్యార్థులకు, పోలీసులు మధ్య వివాదం ఏర్పడింది. ఈ వార్త విన్న పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు సుబోధదత్తా, పోలీసుసంఘ కార్యదర్శి వెంటనే దుర్గాపూర్ వెళ్ళి అక్కడ పోలీసుల నడ్డ అరిగాడు. తర్వాత దుర్గాపూర్ పోలీసులు, విద్యార్థులపైన, పౌరులపైన హింసకరంగా దాడిచేశారు. అధ్యాపకులను ప్రభుత్వ వివారణలో పోలీసు అత్యాచారాలను ఖండించారు. కలకత్తాలో జరిగిన సభలపై పోలీసులు జరిగిన దాడిని దత్తాయూనా భాగస్వామ్యం వున్నట్లు భావించబడింది.

వివారణలో పోలీసు అసహనాన్ని ఖండన

ఐక్య సంఘటన ప్రభుత్వం దత్తాను, ఇతరులను ఆ పదవుల ఉద్యోగాలనుండి బర్తరఫు చేసింది. తర్వాత తమ బర్తరఫును విలువదగ చేయిస్తూ పత్రికా స్టేట్‌మెంటు నుండి పోలీసు వచ్చాడు రాష్ట్ర ప్రభుత్వం కేసు వాదించేందుకు కోర్టులో లాయర్లనుకూడా పెట్టలేదు దానితో దత్తాను హైకోర్టు తిరిగి ఉద్యోగం యిచ్చింది.

ముఖ్యమంత్రి పదవికి అజయముఖర్జీ రాజీనామా నిరసనగా, మార్క్సిస్టుపార్టీ మార్చి 17 వ సాధారణ సమ్మె జరపవలసిందిగా యిచ్చిన పిలుపును అనుసరించి సోమవారం రేయా ఫాక్టరీ బస్సు, మార్క్సిస్టు పార్టీ అనుకూలవాది. సమ్మెలో పాల్గొనందుకు ఫాక్టరీ కార్మికులపై దాడిచేసి. హత్యకు చేయడం, గాయపరచడం జరిగింది.

అన్నటి హోంమంత్రి జ్యోతిబాసు అధికారం క్రింద వున్న పోలీసు శాఖ, వారి రక్షణకు ఎట్టి చర్యలు తీసుకోలేదు. తర్వాత, దీనిపై చేయబడిన విచారణ కమిటీని రద్దు చేసే నిమిత్తం మార్క్సిస్టు పార్టీ వివారణలో [illegible] లేదు.

మార్క్సిస్టుపార్టీ నాయకుని అరెస్టుచేయుటకు నిరాకరణ

తర్వాత విచారణ కమిటీ మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ విశ్వనాథ్ నమన్ దారీ చేసింది. విశ్వాన్ పాత్రం యివ్వకుండా వెళ్ళిపోకుండే, కమిషన్ అధ్యక్షుడు, ఆయనను అరెస్టు చేయమని కోరగా, పోలీసులు నిరాకరించారు. విశ్వాన్ వెళ్ళిపోయాడు.

తర్వాత వివారణ కమిషన్, విశ్వాన్‌ను వస్తుగింద వరంటిగా, ఐ. జి. కి ఆదేశం యివ్వగా. తమకు విశ్వాన్ దొరకలేదని పోలీసులు తెలియజేశారు.

అధికార విరంకుశత్వాన్ని గురించి జాగాంతర్ విలేకరి ఒక్కడేకాదు రాస్తే, పశ్చిమ బెంగాల్‌లోని వివిధ రంగాలలో అధికార విరంకుశత్వం తాండవిస్తున్నట్లు కేంద్రమంత్రి ఉక్లా పార్లమెంటులో విమర్శించారు. ఇంగ్లాండ్ కాంగ్రెసు నాయకురాలు. యస్. యస్. ఏ నాయకులుగాని ప్రభుత్వవిరంకుశోద్యోగులు మార్క్సిస్టులను అదుపు పెడతారని విద్యార్థి అధికారాలకి తమ మద్దతును సూచించేస్తారని గుడ్డిగా దాని పై భావించ వచ్చును. కాని, "ఎడ్డవ" మార్క్సిస్టు నాయకుడు శ్రీ జ్యోతిబాసు కూడా యిదే విధంగా విరంకుశోద్యోగుల పట్ల అగౌరవం పెట్టుకున్నాడు.

అధికారుల బదిలీకి జ్యోతిబాసు నిరసన

తన మంత్రి పదవికి తనకు అనుకూలంగా వ్యవహరించని కొందరు పోలీసు అధికారులను బదిలీ చేసినందుకు, జ్యోతిబాసు గవర్నరుకు నిరసన లేఖ రాశాడు.

ఈ పోలీసు అధికారులు మార్క్సిస్టు అనుయాయులను, పేదరైతులను, ఇతర వర్గాల కార్యకర్తలను వారిని తంచిన విషయాలు జ్యోతిబాసు మరిచిపోయారా? 1967 లో జ్యోతిబాసును మధ్యస్థంగా విడిచిపెట్టి, ప్రభుత్వ సోషలిస్టు ముఖ్యమంత్రి పదవికి ప్రయాణస్వీకారం చేయాలని సంకల్పంగా ఎన్నాటు చేయడానికి గవర్నరు పట్టుకు యీ అధికారులు పరిగెత్తిన విషయం జ్యోతిబాసు మర్చిపోయారా? బహుశా గవర్నరు నుండి వైకాంగడతో, ప్రజాపై వారిపై విచారణ విచారణ అనుకూలమైన దానికి యీ పోలీసు అధికారులు ఎలా పనికి కాదా? వీరు జ్యోతిబాసును అరెస్టు చేయలేదా? తాను నాశనం చెయ్యాలని చెప్పే వ్యవస్థలో వీరు భాగస్వాములు కారా?

మార్క్సిస్టులు తాము ఎడ్డితే చెబుతున్నారో దానిలో వారికి విశ్వాసంలేదు కాబోలు.

మార్క్సిస్టుపార్టీ నాయకులు జ్యోతిబాసుకు (శ్రీ వి. కె. విద్యా లోగడ ప్రభుత్వ మంత్రులు యివ్వగా, ఇప్పుడు హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్ చైర్మన్ శ్రీ కె. టి. పాండే కూడా సర్టిఫికెట్టు యిచ్చారు.

దుర్గాపూర్ ఉక్కుఫ్యాక్టరీ కార్మికుల విషయ సమ్మె జరపకుండా ఆపేస్తే బందోబస్తుగా, పాండే ఏర్పాటు చేసిన యూనియన్ నాయకుల సమావేశానికి జ్యోతిబాసులాంటి ఆహ్వానించాడు

ఆ సమావేశంలో యూనియన్ నాయకులను జ్యోతిబాసు "వాలా విలువైన వరాలు" యిచ్చినట్లు పాండే చెప్పాడు.

ఈ సూచనలు "నిలువెత్తనవి" కావనే వుద్దేశంతోనే కార్మికులు సమ్మె జరిపారు

(న్యూయేజ్, జూలై 5)

పైగంబర కవుల యుగ సంగీతం

విజయవాడలో ఆవిష్కరణ

విజయవాడ, జూలై 9

"పైగంబర కవులు" కవితల సంకలనం యుగ సంగీతాన్ని శ్రీ గజ్జెల మల్లారెడ్డి విజయవాడ విశాలాంధ్ర ప్రచురణాలయం మేడపై జరిగిన సమావేశంలో ఆవిష్కరించారు.

ఈ సభకు అధ్యక్షత రచయితల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ తుమ్మల వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు.

పైగంబర కవులు యం. కె. సుగంధాబాబు, దేవీప్రియ, కిరణ్‌బాబు, నిశాంత, వోల్గాలను డాక్టర్ రాజారాం పరిచయం చేశారు

అనంతరం శ్రీ అవిశెట్టి, శ్రీ ఏటూరి బలరామ్మూర్తి సంకలనంలోని విశేషాలను గురించి ప్రసంగించారు.

సిండికేట్‌కు రాజీనామా

లక్నో, జూలై 9

యు. పి శాసనసభలో సిండికేట్ పక్షపాతి శ్రీ జోగేశ్వరదయాళ్ అగ్నిహోత్రి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఈ విషయాన్ని శ్రీ కమలాపతి త్రిపాఠి పత్రికలవారికి చెప్పారు. దీనితో 425 మంది ఉన్న శాసన సభలో కాంగ్రెస్ బలం 143కు పెరిగింది.

'పాక్‌కు ఆయుధ సరఫరా చెయ్యం'

భారత్‌కు బాన్ హామీ

న్యూఢిల్లీ, జూలై 9

పాకిస్తాన్‌కు ఆయుధ సరఫరా చేయబోమని బాన్ భారత్‌కు హామీ ఇచ్చింది. ఇటీవల విదేశాంగ వ్యవహారాల కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్ నాయకత్వాన బాన్‌లో పర్యటించిన ప్రతినిధి వర్గంతో ద్వివార్షిక చర్చలలో ఈ హామీ ఇవ్వబడిందని తెలుస్తున్నది.

పారిస్‌లో ఫ్రెంచి ప్రభుత్వ అధికారులతో చర్చలలో కూడా ఈ విషయం ప్రస్తావించబడినదనీ అయితే వారు ఇంకనిర్ణయాన్ని వాయిదా వేశారని తెలియవచ్చింది. ఫ్రాన్స్ ప్రత్యక్షంగా ఆయుధ సరఫరా చెయ్యదనీ, ఆయుధాల ఉత్పత్తి పరిశ్రమ సంబంధాలు పెట్టుకుంటామని వారు చెప్పినట్లు తెలుస్తున్నది. బాన్‌తో చర్చలకు తూర్పు జర్మనీతో భారత సంబంధాలు ప్రస్తావన వచ్చినవి, రెండు దేశాలమధ్య వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలు పెరుగుతున్నాయని భారత ప్రతినిధి వర్గం వివరించగా, తూర్పు జర్మనీకి దౌత్య కీర్తి గుర్తింపు నిస్తే దాన్ని సంతోషించదగినదనీ ప్రతినిధులు సూచించినట్లు తెలుస్తున్నది.

అసాదీనంగావున్న బంజర్ల ఆక్రమణ

భూపోరాటంలో ప్రధాన కార్యక్రమంగా ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ కార్యవర్గం తీర్మానం

హైదరాబాద్, జూలై 10

రాష్ట్రంలో ఈ సంవత్సరం ప్రారంభం కానున్న భూ పోరాటంలో అనాధీనంగావున్న బంజర్లను ఆక్రమించటమేగాకుండా మరో అడుగు ముందుకు వేసి, భూస్వాముల ఆక్రమణలోవున్న ప్రభుత్వ భూములను ఆక్రమించి సాగు చేయటాన్ని ప్రధాన కార్యక్రమంగా చేపట్టాలని వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు విజ్ఞప్తి చేస్తూ ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గం తీర్మానం చేసింది.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ సమావేశం యీ నెల 3 వ తేదీన హైదరాబాద్‌లో సంఘ అధ్యక్షుడు శ్రీ కోండ్రు సుబ్బారావు అధ్యక్షతన జరిగింది.

ప్రదేశ్ సంఘ కార్యదర్శి శ్రీ జి. ఎల్లమందారెడ్డి సమావేశాన్ని ప్రారంభిస్తూ కరీంనగర్ జిల్లా రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బొగ్గారపు. ప్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ భద్రమూర్తి కర్ణ మహాదాత్మి ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ కృష్ణదేవయ్య అకాలమృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. సభ్యులంతా ఒక నిముషంపాటు మౌనం పాటించారు.

తర్వాత శ్రీ ఎల్లమందారెడ్డి గత సంవత్సరం జరిగిన భూ పోరాటాన్ని సమీక్షిస్తూ, ప్రస్తుతం దేశ వ్యాపితంగా జరుగుతున్న భూ పోరాట ఉద్యమాన్ని గురించి వివరించారు. మన రాష్ట్రంలోకూడా వచ్చే మార్చిలో భూ పోరాటాన్ని నడపాల్సిన అవసరతను వివరించారు.

అనంతరం సభ్యులు ఆయా జిల్లాలకు సంబంధించిన విషయాలు చెప్పారు. సభ్యుల చర్చానంతరం క్రింద తీర్మానాలను ఆమోదించారు.

దేశ వ్యాపితంగా జూలై, ఆగస్టు, సెప్టెంబరు నెలలో భూ పోరాటం జరుగుతుంది. మన రాష్ట్రంలో కూడా ఈ భూ పోరాటాన్ని జయప్రదం చేయాలి వర్షాకాలం ప్రారంభమైనందు వల్ల గత సంవత్సరం భూ ఆక్రమణోద్యమం సంవర్గంగా ఆక్రమించిన పాకెట్టు బంజర్ల నుండిపోయి సాగుచేయుటకు పూనుకోవాలి. అంతేగాక కొత్తగా పరిణామంగా ప్రభుత్వం కదలని బంజర్ల ముమ్మరంగా ఆక్రమణకు కూడా పూనుకోవాలి.

ఆగస్టు 15 నుండి ఇళ్ళస్థలాల ఆక్రమణ ఉద్యమం

ఎట్టణాలోను, పల్లెలలోను పేదల ఇండ్ల స్థలాలకై ప్రభుత్వ భూములను ఆగస్టు 15 నుండి ఆక్రమణ ఉద్యమాన్ని సాగించాలనీ ఈ కార్యవర్గం పిలుపునిచ్చింది.

ఇందుకుగాను భూపోరాట ప్రాముఖ్యాన్ని వివరిస్తూ జిల్లా, తాలూకాలలో సభలు, సమావేశాలు జరిపి ఆగస్టు 10 వ తేదీన తాలూకా, జిల్లా కేంద్రాలలో సభలు, ప్రదర్శనలు జరపాలని కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

ఆగస్టు 10 నుండి ముమ్మర ఉద్యమం

ఆగస్టు 10 వ తేదీనుండి ముమ్మరంగా భూఆక్రమణ ఉద్యమాన్ని సాగించాలని పంటిర్లను నమోదుచేయుటకు, పోరాటానికి సమాయత్తమవుటకు నేటి నుండే పూనుకోవాలి.

ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున వ్యవసాయ కార్మికులు, పేదరైతులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కార్యవర్గం కోరింది. వివిధ పార్టీలు, ప్రజా సంఘాలు ప్రజాస్వామిక వాదులు ఈ ఉద్యమంలో పాల్గొనుటకు ముందుకు రావలసిందిగా కార్యవర్గం విజ్ఞప్తి చేసింది

ప్రత్యేక సిబ్బందిని కొనసాగించాలి

గత సంవత్సరం జరిగిన భూ పోరాటం పరిణామంగా ప్రభుత్వం కదలని బంజర్ల ముమ్మర ఆక్రమణకు పూనుకోవాలి. ఆగస్టు 15 నుండి ఇళ్ళస్థలాల ఆక్రమణ ఉద్యమం ఎట్టణాలోను, పల్లెలలోను పేదల ఇండ్ల స్థలాలకై ప్రభుత్వ భూములను ఆగస్టు 15 నుండి ఆక్రమణ ఉద్యమాన్ని సాగించాలనీ ఈ కార్యవర్గం పిలుపునిచ్చింది.

ఇందుకుగాను భూపోరాట ప్రాముఖ్యాన్ని వివరిస్తూ జిల్లా, తాలూకాలలో సభలు, సమావేశాలు జరిపి ఆగస్టు 10 వ తేదీన తాలూకా, జిల్లా కేంద్రాలలో సభలు, ప్రదర్శనలు జరపాలని కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

ఆగస్టు 10 నుండి ముమ్మర ఉద్యమం

ఆగస్టు 10 వ తేదీనుండి ముమ్మరంగా భూఆక్రమణ ఉద్యమాన్ని సాగించాలని పంటిర్లను నమోదుచేయుటకు, పోరాటానికి సమాయత్తమవుటకు నేటి నుండే పూనుకోవాలి.

ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున వ్యవసాయ కార్మికులు, పేదరైతులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కార్యవర్గం కోరింది. వివిధ పార్టీలు, ప్రజా సంఘాలు ప్రజాస్వామిక వాదులు ఈ ఉద్యమంలో పాల్గొనుటకు ముందుకు రావలసిందిగా కార్యవర్గం విజ్ఞప్తి చేసింది

పోస్టు ఆఫీసుల నిర్మాణానికి రు. 12 కోటు

హైదరాబాద్ జూలై 9

రాష్ట్రంలో నాలుగవ పదాళిక కాలంలో తపాలా కార్యాలయాలను పెరిగిన ఎక్స్టెన్షన్‌లను ఏర్పరించేందుకు రు. 12 కోట్లు కేటాయించారు.

ఈ విషయాన్ని ఆంధ్రవర్కర్ పోస్టుమాస్టర్ శ్రీ నరేశ్కుమార్ తెలియచేశారు.

వంద సంవత్సరాల క్రితం రాజమండ్రి-భద్రాచలంలను కలుపుతూ వేసిన టెలిగ్రాఫ్ లైన్‌ను పునరుద్ధరించడం జరుగుతుందని శ్రీ నరేశ్కుమార్ తెలియచేశారు.

భద్రాచలంనుండి ఖమ్మం, విజయవాడలకు డైరెక్టు ట్రంకాల్ చానల్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

ఎపిస్సీ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ మారుమూల పల్లెలకు ఆటోలు కూడా సంవత్సరంలోని పి.సి.సి వెంకటపురం వద్దకు వైర్‌లెస్ లింకులను పెట్టవలసి వచ్చిన అంతరాయం కలుగకుండా వుండేందుకు రూపొందించడం జరుగుతుంది.

మంగళగిరిలో సర్కార్ ఎక్స్‌ప్రెస్ ఆపకపోవటంపై వివరణ

మహాశయా,

మంగళగిరిలో సర్కార్ ఎక్స్‌ప్రెస్ ఆపాలని విజ్ఞప్తి చేస్తూ జూన్ 6 వ తేదీ విశాలాంధ్రలో ఒక లేఖ ప్రచురించబడింది.

1961 అక్టోబరు 10 వ తేదీనే ఈ విజ్ఞప్తి చేయబడింది. కాని ఆ విషయం పరిశీలించే పద్ధతిమీద ఆరోజు నుండే సర్కార్ ఎక్స్‌ప్రెస్‌ను ఆపటాన్ని ప్రవేశపెట్టటం జరిగింది

కానీ అక్కడ ఎక్కేవారుగానీ, దిగేవారుగానీ, సుమారు 10 మంది మాత్రమే వున్నారు. వారుకూడా 50 కిలోమీటర్ల లోపువారే కావటం వల్ల ప్రస్తుతం సర్కార్ ఎక్స్‌ప్రెస్‌ను ఆపటంలేదు.

ఇట్లు

సుబ్రహ్మణ్యం

చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు

దక్షిణ మధ్యరైల్వే.

దుకాణాల సవరణ చట్టంవల్ల వ్యాపారస్తుల ఇక్కట్లు

మహాశయా,

దుకాణాల సవరణ చట్టాన్ని అనుసరించి 1961 లో వ్యాపారస్తులంతా లేబర్ లైసెన్సులు పొందివున్నారు. దుకాణాలలోగాని, వర్తకాలు లేదా యెవరు ఒకరూపాయి లైసెన్సుఫీజు చెల్లించినారు. వర్తకాలున్న యెడల మరికొక రూపాయి వంతున ఫీజు పెంచమని చెప్పబడినారు కాని ఆదేశాల్లో క్రింద ప్రతి సంవత్సరం లైసెన్సు పునరుద్ధరణ చేసుకొన వలసివున్నది దాన్ని తీసి వేయబడలేదు.

1970 మార్చిలో ఒక జీవోను ప్రకటించారు. ఆ జీవో ప్రకారం 1970 జూన్ 15 లోపల వ్యాపారస్తులు, వారి లైసెన్సులు పునరుద్ధరణ చేసుకోవలసివుంటుంది ఆ తేదీ దాటితే జూన్ అఖరు వరకూ రు 5/= జూలై నెలలో రు 10/= పెనాల్టీతో కట్టవలసివుంటుంది. అన్నటికీ కట్టవలసినవారికి ప్రాసిక్యూట్ చేయటం ఇన్‌స్పెక్టర్లకు అధికారం మిస్తూ ఉత్తర్వులు జారీచేయటం జరిగింది.

అయితే ఈ ప్రకటనను జూన్ 10 వ తేదీన ఒక ఇంగ్లీషు దినపత్రికలో మార్చివేశారు. 12 వ తేదీ వరకు లేదా ఇన్‌స్పెక్టరుకు ఆ జీవో విషయం తెలియివుండదు. వ్యాపారస్తులకు అసలే తెలియదు.

13 వ తేదీ అదివారం, 14వ తేదీ అదివారం కావటం వలన వ్యాపారులకు ఇబ్బందులు కలుగుతాయి. కావున, జూన్ 15 వ తేదీ లోపల ఈ క్రొత్త ఉత్తర్వుల వ్యాపారస్తులు తెలుసుకొనే అవకాశం లేదు.

ప్రతి ఒక్కరూ ఒక రూపాయి పునరుద్ధరణ ఫీజు పైన పెనాల్టీ ఫీజుతో కట్టవలసి వుంది.

ఆ ప్రకటన అసలు ఒక్క ఇంగ్లీషు పత్రికలో తప్ప తెలుగు పత్రికలలో, రేడియోలో రాలేదు.

కనుక ప్రభుత్వం జరిగిన లోపాన్ని పరిశీలించి, వ్యాపారస్తులకు ఇబ్బంది కలుగకుండా పరిష్కరించవలసి వుంది పెనాల్టీలుగానూ కట్టుకున్న లక్ష రూపాయల్ని తిరిగి ఆయా వ్యాపారులకు చెల్లించుట ధర్మమని కోరుతున్నాను.

ఇట్లు.

టి. హనుమాంజనేయులు.

కార్యదర్శి.

మాదల్ల పట్టణ కమ్యూనిస్టు సమితి

సభలు - సమావేశాలు

కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకా గ్రామ పంచాయితీ మినిస్టీరియల్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం శ్రీ గుండపు రామయ్య అధ్యక్షతన ఈ నెల 5 వ తేదీన జరిగింది.

సమావేశానికి రాష్ట్ర యూనియన్ సమాఖ్య కార్యదర్శి శ్రీ వరిగాని వెంకటరత్నం హాజరయ్యారు.

శ్రీ వెంకటరత్నం ప్రస్తుత జాతీయ అంతర్జాతీయ రాజకీయాలు, పట్టణ యువజన సంఘ కార్యదర్శి శ్రీ లంకా గోపాలకృష్ణ "యువజన సంఘాలు యువకుల కర్తవ్యం" అనే అంశంపై ప్రసంగించారు.

సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నిక జరుగలేదు.

అధ్యక్షులుగా శ్రీ పుట్టపర్తి మోహనరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ అల్లాడి నాగేశ్వరరావు, కార్యదర్శిగా శ్రీ నాగేటి జాకారావు, సహాయ కార్యదర్శులుగా [illegible] నాగేశ్వరరావు, [illegible] రెడ్డి గోపి మరికొంతమంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు

(వి. వి.)

పూజారుల పలాయనం

కొలంబో, జూలై 8

ఇక్కడి మద్దిపురం దేవాలయానికి ప్రవేశమంగా హరిజనులు నేడు ప్రవేశించారు.

అయితే ఆ గుడిలో పూజాపునస్కారాలూ ఏరోజూనే నిర్వహించడానికి అక్కడి పూజారులు ఎవ్వరూ లేకుండా పోయారు.

హరిజనులు దేవాలయాన్ని మరియు ప్రవేశించారు. పండుగలకు ముందు ఆ గుడిని శుభ్రంచేయాలని ట్రస్టీలు గొడవచేస్తున్నారు

నేడు కొలంబోలో పోలీసులు పరిస్థితిని గమనిస్తూ ఉన్నారు.

విజయవాడ 3 వ వార్డు యువజన సంఘ సమావేశం

విజయవాడ జూలై 8

స్థానిక 3 వ వార్డు యువజన సంఘ సర్వసభ్య సమావేశం శ్రీ గుండపు రామయ్య అధ్యక్షతన ఈ నెల 5 వ తేదీన జరిగింది.

సమావేశానికి రాష్ట్ర యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ వరిగాని వెంకటరత్నం హాజరయ్యారు.

శ్రీ వెంకటరత్నం ప్రస్తుత జాతీయ అంతర్జాతీయ రాజకీయాలు, పట్టణ యువజన సంఘ కార్యదర్శి శ్రీ లంకా గోపాలకృష్ణ "యువజన సంఘాలు యువకుల కర్తవ్యం" అనే అంశంపై ప్రసంగించారు.

సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నిక జరుగలేదు.

అధ్యక్షులుగా శ్రీ పుట్టపర్తి మోహనరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ అల్లాడి నాగేశ్వరరావు, కార్యదర్శిగా శ్రీ నాగేటి జాకారావు, సహాయ కార్యదర్శులుగా [illegible] నాగేశ్వరరావు, [illegible] రెడ్డి గోపి మరికొంతమంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు

(వి. వి.)

కేంద్ర ఆస్తులపై పన్నుల విధింపు

కార్పొరేషన్‌లకు అధికారం : కేంద్రమంత్రి కె.కె.షా వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 9

కొన్ని విధంగానలు కట్టడాలకు లోబడి కేంద్రప్రభుత్వ ఆస్తులపై అయ్యవదేశాల మున్సిపల్ కార్పొరేషన్లు పన్నులు విధించేందుకు అధికారమిచ్చే సమగ్రమైన కేంద్ర చట్టం రూపొందిస్తారు.

ఈ విషయాన్ని అఖిలభారత మేయర్ల మండలి కార్యవర్గసభ్యుల సమావేశానికి అధ్యక్షత వహించిన గృహనిర్మాణ మంత్రి శ్రీ కె

ఆంధ్రా యూనివర్శిటీ బి.ఎ; బి.ఎస్‌సి; బి.కాం. (ఆర్.ఆర్.) పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జూలై 10

1970 మార్చి నెలలో ఆంధ్రా యూనివర్శిటీ నిర్వహించిన బి. ఎ; బి. ఎస్ సి; బి. కాం. (ఆర్. ఆర్.) మొదటి, రెండవ సంవత్సర పరీక్షా ఫలితాలు ఈ క్రింద ప్రకటిస్తున్నాం—సం॥

బి. ఏ. డిగ్రీ పరీక్ష (ఆర్. ఆర్.)

ప్రథమ సంవత్సరాంతం

మొత్తం: పరీక్షకు ఉత్తీర్ణులు లేరు.

పార్టు I మొత్తం: 721 743 815 1158 1179.

పార్టు I (I) ఇంగ్లీషు: 3 29 61 67 71 74 83 295 96 300 01 41 42 44 46 54 56 60 62 508 40 48 59 62 63 68 632 36 41 700 08 36 73 75 75..ఎ 814 17 31 33 41 49 55 939 58 59 60 65 67 73 7ం 77

1092 108 13 15 55 57 61 69 76 77 274 382 86 92 93 431 505 13 18 25 26 743 59 64 66 67 69 71 76 850 57 59 66 70 76.

పార్టు I (ii) లాంగ్వేజ్: 62 957 1351 1768.

పార్టు II (మొత్తం): 340 1267 1523

మాథమెటిక్స్ (వస్తుపోద్దు): 1

మ్యాథమెటిక్స్ (సెకండు పోద్దు): 1343

హిస్టరీ: 63 80 181 289 344 48 49 51 52A 54 63 433 89 90 91 93 509 52 56 57 700 ఎ 08 29 39 37 813 35 52.

1099 107 58 273 77 346 83 86 482 516 749 54 853 66 76.

ఎకనామిక్స్: 2 64 283 341 61 61 496 93 500 03 43 706 39 834 67.

1088 97 384 478 770 849 71.

పొలిటిక్స్: 2 52 64 69 75 90 349 52..ఎ 496 99 506 43 45 47 62 840 700..ఎ 815 17 18 31 34 35 57 939

1099 108 13 274 393 478 510 31 744 46 61 850 65 88 71

ఫిలాసఫీ: 558 636

సైకాలజీ: లేదు

సోషియాలజీ: 815 972 1112 13 57 58 59 519 866

జ్యాగ్రఫీ: లేదు.

పార్టు II ఇంగ్లీషు: 565 852.

పార్టు II తెలుగు: 519 54 859 60 978 1116 56 380 621 24 27 868 70..ఎ.

పార్టు II హిందీ :- 1117.

మ్యూజిక్ :- 1773

పెయింటింగ్ & స్కల్ప్చర్ :- 1270.

ఈ క్రింది నెంబర్ల పరీక్షా ఫలితాలు తర్వాత ప్రకటించబడును

359 501 551 727 734 836 840 869 970 1083 1114 1276 1350 1520 1739 1774

1877 1765 నెంబర్ల పరీక్షా ఫలితాలు విడుదల చేయబడలేదు

బి. ఏ. డిగ్రీ పరీక్ష (ఆర్. ఆర్.)

ద్వితీయ సంవత్సరాంతం

పార్టు - I

పార్టు I మొత్తం పరీక్ష: 54 300 93 488 511 14 27 623 712 13 14 813 20 1093 121 25 43 351 58 60 61 76 581 744 86 88 89 90 91 93 95 98 1801 36 43 47

పార్టు I (I) ఇంగ్లీషు: 8 26 32 34 58 80 101 54 15 16 24 29 33 34 48 49 303 08 10 11 12 14 15 16 17 69 493 505 06 13 20 22 23 30 64 65 70 72 75 78 617 26 48 700 700ఎ 01 15 16 17 19 46 49 51 66 68 74 80..ఎ 818 18 19 22 26 49 41 55 61 69 73 7ం 79 940 44 46 49 54 55 74 84 88 89 90 96.

1000 02 94 95 96 124 26 36 37 44 71 78 86 90 93 203 57 58 61 63 71 87 88 358 64 73 87 90 415 17 77 81 83 92 502 35 42 44 54 61 65 71 75 76 740 59 63 66 67 80 805 08 11 12 17 18 19 20 22 33 37 39 48 75.

పార్టు I (II) లాంగ్వేజ్: 3 55 100 01 32 39 52 289 325 84 490 95 508 15 37 80 615 30 54 707 815 21 25 45 80

1092 99 110 12 17 24 27 256 346 63 88 408 11 85 89 97 98 512 24 745 46 49 53 58 68 75 87 94 97 99 835 45

పార్టు (II) (మొత్తం)

పార్టు II (మొత్తం): 478 511 18 32 723 724 827 1000 1124 1351 56 68 65 66 1523 1791 93 1801 23 33 37 43.

మాథమెటిక్స్ (వస్తుపోద్దు): 1 94 95 96 97 841 61 11.0 1185 1434 1785

మ్యాథమెటిక్స్ సెకండ్‌పోద్దు): 6 365 747 861 1343.

హిస్టరీ: 29 31 35 55 58 58 59 73 100 07 17 23 24 30 43 45 81 350 51 52 54..ఎ 58 71 75 79 81 83 92 94 95 97 491 97 602 03 05 06 08 29 34 35 36 37 61 72 652 706 22 820 21 23 29 43 44 52 70 966 84 90 93

1111 17 23 29 32 37 40 78 91 201 56 60 62 73 80 90 348 70 73 400 03 05 18 19 74 541 47 82 84 748 54 56 57 75 85 91 98 99 803 08 10 25 26 27 28 35 39

ఎకనామిక్స్: 2 3 55 58 114 23 50 81 322 31 61 68 67 69 71 72 78 77 80 82 85 87 496 98 503 12 58 68 70 77 80 828 29 42 46 47 50 51 706 12 15 17 25 28 820 21 66 74 981 82 83 85 91 94 95 98.

1001 04 11 89 93 97 198 21 28 31 45 74 77 91 95 99 275 343 55 60 68 88 84 88 402 05 10 500 10 13 33 38 38 39 43 49 50 51 57 58 59 67 749 69 70 71 83 84 804 11 28 29 81..ఎ 47 71.

పొలిటిక్స్: 2 33 58 70 116 50 285 305 06 22 49 50 52ఎ 57 67 70 74 78 93 94 490 96 97 524 27 82 70 76 81 844 52 53 700ఎ 01 07 10 12 15 73 80 82 813 12 18 22 25 44 79 941 50 85 86 89 99

1003 04 10 97 128 29 31 34 35 37 39 40 41 42 45 86 99 203 56 60 82 85 95 348 53 5ం 60 68 72 73 97 402 510 36 40 41 4ం 47 49 50 60 65 70 72 73 77 78 79 81 744 45 46 49 57 69 83 85 86 97 805 08 25 28 27 29 33 38 71

ఫిలాసఫీ: 558 631 1847

సైకాలజీ: లేదు.

సోషియాలజీ: 331 527 8 5 1003 1139 1519.

హిస్టరీ: లేదు.

జ్యాగ్రఫీ: లేదు.

సంస్కృతం: లేదు.

తెలుగు: 60 65 505 07 30 34 1116 1521 44 1775 1835 36 38 39 70..ఎ.

హిందీ: 1143

ఇంగ్లీషు: 135 144 335 631 771 1482 1081.

ఫ్రెంచ్: 855.

ఈ క్రింది నెంబర్ల పరీక్షా ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

74 294 328 383 393 501 510 528 817 862 936 970 1006 1083 1114 1251 1276 1284 1350 1359 1359 1520 1537 1774 1844

ఈ క్రింది నెంబర్ల పరీక్షా ఫలితాలు విడుదల చేయడమైనది: 516 1765.

బి. యస్. సి. (ఆర్. ఆర్.)

ప్రథమ సంవత్సరాంతం

పార్టు I. మొత్తం పరీక్ష: 1537

పార్టు I. (I) ఇంగ్లీషు: 8 11 184 202 06 15 26 34 34..ఎ 738 45 61 63 805 11 18 37 38 52 979 80 83 85

1008 07 24 37 201 30 68 69 70 646 67 68 70 615 19 26 29 33 42 44 46 53 55 836 42 72 74 78 79 84 97 98 902 14 17 19 20 21 22 29 35 40 45

222. 38 39 40 43 93 96 98 300 03

పార్టు I (II) సెకండ్ లాంగ్వేజ్: 976 1230 1840

పార్టు II

మొత్తంపరీక్ష: లేదు.

మాథమెటిక్స్ (వస్తుపోద్దు): 188 222 23 27 807 972 1240 340 814 832..ఎ 832 36 90 95 2227 28

మ్యాథమెటిక్స్ (సెకండుపోద్దు): లేదు

ఫిజిక్స్ :- 13 181 89 201 02 21 25 26 732 44 811 14 43 48 977.

1022 34 285 39 40 55 72 73 619 27 29 43 49 50 51 833 37 71 77 85 83 905 30 2228 32 34 44.

కెమిస్ట్రీ: 1 2 5 6 7 15 20 30 33 36 148 54 53 75 97 200 13 24 28 29 36 780 809 11 15 19 22 36 40 48 56 1000 14 17 21 28 29 34 204 26 29 37 41 42 45 46 52 56 68 76 77 7ం 83 84 ం68 93 634 45 52 53 55 873 75 91 911 13 17 21 2231 43 49 55 91.

బాటనీ: 18 24 26 34 158 177 212 1037 1207 1572 1090 25 27 46 2248.

జూలాజీ: 210 340 1298 81 1645 2258 2303.

ఈక్రింది నెంబర్ల పరీక్షా ఫలితాలు తర్వాత ప్రకటించబడును: 12 23 291 765 806 31 54 1192 1233 75 1543 2246 53.

ఈక్రింది నెంబర్ల పరీక్షా విడుదల చేయడమైనది 10 158 281 1258 1542 1901

బి. యస్.సి.(హోం సైన్స్) (ఆర్ ఆర్.) ప్రథమ సంవత్సరాంతం

పార్టు I పార్టు (i): 825.

పేపర్ II: 823

కెమిస్ట్రీ: 828.

బి. యస్. సి (డిగ్రీ పరీక్ష) (ఆర్. ఆర్)

ద్వితీయ సంవత్సరాంతం

పార్టు - I

తృతీయ శ్రేణి: 300 714 980 1000 1249

పార్టు I (మొత్తం): 1343 1857 2281.

పార్టు I (I) ఇంగ్లీషు: 6 16 19 23 27 50 148 49 53 62 68 70 95 202 37 56 59 61 80 82 302 20 22 32 37 38 40 69 71 748 63 67 76 80 92 95 97 801 02 03 60 78 84 87 90 971 78 79 85 87.

1002 03 05 46 62 67 72 196 200 01 08 09 11 13 19 21 22 23 34 301 20 42 55 56 59 80 89 90 95 603 10 11 32..ఎ 75 89 90 91 837 39 43 44 54 58 61 66 69 70 948 54 58 70 71 72 74 79 81 97 98.

2000 07 11 12 16 18 19 245 56 58 62 66 76 79 85 87 88.

పార్టు I (ii) లాంగ్వేజ్: 301 31 781 931 1043 73 345 597 98 605 981 2267.

పార్టు II మొత్తం: 163 286 770 1000 1534 1843 [illegible]

మ్యాథమెటిక్స్ (వస్తుపోద్దు): 2 13 38 42 47 51 146 52 65 68 94 97 249 52 56 71 74 83 300 03 775 85 858 5 64 75 972 87 92 93

1013 14 22 41 43 45 54 59 60 62 209 14 37 45 91 93 95 300 07 11 13 14 22 28 31 34 545 78 81 86 92 638 66 68 74 76 837 45 46 85 947A 56 57 62 64 65 66 73 88 2233 60 67 72

మ్యాథమెటిక్స్ (సెకండ్ పోద్దు): 39 248 789 971 987 1291 1292 1660 1860 1833 1877 1951

ఫిజిక్స్: 1 11 47 52 168 81 95 97 200 41 47 59 60 62 73 88 90 96 303 769 72 84 85 886 38 60 67 70 72 80 81 970 74

1013 16 17 23 24 43 47 49 197 244 50 627 32..ఎ 57 59 843 45 53 83 89 90 97 968 98 99 32 96

2228 32 42 65

కెమిస్ట్రీ: 1 5 7 19 23 24 27 60 63 65 148 49 52 80 84 90 200 13 53 54 84 84 0 95 304 12 14 33 34 35 4. 50 58 63 64 67 745 82 91 93 804 40 65 77 92 93 94 95 98 98 98

1015 17 49 54 62 38 69 73 74 203 04 07 15 18 22 48 50 52 95 311 17 24 25 39 44 47 48 57 560 83 88 603 1 32 73 77 79 81 82 85 87 89 93 858 68 70 80 89 921 25 59 00 01 64 85

2008 09 12 13 15 20 21 23 232 44 80 87 78.

బాటనీ: 24 210 311 14 39 41 45 68 780 89 93 885 16 1271 645 88 91 916 2003 253

జూలాజీ: 18 160 208 09 311 33 63 66 760 833 84 93 980 1025 65 345 54 534 603 45 98 927 38 99 2278 89

జియాలజీ :- 1342 1840 1907

ఈ దిగువ నెంబర్ల పరీక్షలు తర్వాత ప్రకటించబడును.

12 161 292 345..ఎ 765 777 831 883 933 990 1192 1541 1531 1593 1832 2148 2253

10 153 1070 1258 1234 1310 1542 1901 2271 నెంబర్ల పరీక్షా ఫలితాలు విడుదల చేయడమైనవి

బి. యస్.సి. (హోం సైన్స్) డిగ్రీ (ఆర్.ఆర్) ద్వితీయ సంవత్సరం

పార్టు I (I) ఇంగ్లీషు: 823

పార్టు I (ii) లాంగ్వేజ్: లేదు.

సైకాలజీ: 826 828

బాక్టీరియాలజీ: లేదు.

చైల్డ్ డెవలప్‌మెంట్: 828

బి. కాం. (ఆర్. ఆర్)

ప్రథమ సంవత్సరాంతం

పార్టు

మొత్తం: 966

పార్టు I (I) ఇంగ్లీషు: 25 27 60 65 67 70 175 77 236 42 43 41..ఎ 64 62..ఎ 65 66 301 02 23 27 32 73 84 407 66 69 71 73 612 20 22 33 33..ఎ 34 40 43 48 611 12 13 18 67 92 703 04 70 72 74 75 78 78 844.

పార్టు I (ii) హిందీ: 41 204 537 52 890

పార్టు - II

మొత్తంలో: 300 781 844

ఎక్స్‌టెన్సివ్: 28..ఎ 48 304 515 21 37 777.

ఎకనామిక్ థియరీ: 57 62 64 259 62..ఎ 63 323 27 74 75 82 83 684 93 94 782 823 40.

ఫినెన్స్ అర్థనైజేషన్: 44 46 49 54 59 64 238 39 67 65 67 323 28 75 80 512 16 17 24 33 33 44 610 88 97 700 74.

292 నెంబరు పరీక్షా ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

258 పరీక్షా విడుదల చేయబడినవి.

ద్వితీయ సంవత్సరాంతం

పార్టు I

పార్టు I (మొత్తం): 107 532 681

పార్టు I (I) ఇంగ్లీషు: 2 5..ఎ 6 9 21..ఎ 32 34 36 38 44 53 57 59 61 71 74 80 92 96 97 103 04 13 14 16 21 71 74 86 92 94 98 202 07 12 13 15 17 19 41 29 31 33 35 04 62..ఎ 70 72 75 77 79 81 303 10 13 19..ఎ 31 38 64 65 69 405 07 09 10 13 70 71 74 79 80 83 85 94 98 99 501 07 08 31 40 42 54 57 58 60 65 66 67 69 72 79 610 11 16 19 20 22 25 27 29 30 31 32 33 34 35 36 39 40 42 52 53 59 60 62 64 84 716 18 19 22 27 33 36 85 86 87 97 808 10 11 15 16 19

హిందీ: 25 45 84 93 257 326 85 447 82 623 90 708 20 831 33.

పార్టు II (మొత్తం): 26..ఎ 45 319 532 647.

అకౌంటెన్సీ: 5 13 50 57 60 72 73 75 78 80 84 92 94 96 100 03 05 07 10 15 19 75 79 89 90 94 95 203 06 08 18 34 45 46 52 69 74 76 81 307 14 15 17 18 28 35 36 38 61 93 97 99 406 09 16 19 22 73 86 90 91 500 03 01 09 25 33 46 47 51 58 61 64 74 616 19..ఎ 24 28 33 43 44 46 48 51 52 56 65 88 92 710 14 17 21 30 38 40 41 43 71 76 81 83 88 90 91 95 99 800 01 02 03 05 06 12 13 19 20 31 39.

ఎకనామిక్ థియరీ, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఇండియా: 6 30 57 83 84 99 105 07 12 78 84 223 45 52 62 69 73 301 16 27 37 38 39 64 80 94 403 530 31 37 38 46 47 51 55 62 69 80 83 85 641 57 71 81 89 93 709 11 12 24 29 31 86 826 31 39 40

ఫినెన్స్ అర్థనైజేషన్: 10 177 244 77 331 37 85 413 548 76 681 90 712 17 26 76 82 86 802 819.

ఈ క్రింది నెంబర్ల పరీక్షా ఫలితాలు తర్వాత ప్రకటించబడును: 251 231 423 605.

ఈ క్రింది నెంబర్ల పరీక్షా ఫలితాలు విడుదల చేయడమైనవి: 253 258 340 628

దేశవ్యాపితంగా వేయి జాతీయ సమైక్యతా సమితులు

విద్యాసంస్థల్లో ఏర్పాటుకు నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 9

దేశ వ్యాపితంగా గల విద్యా సంస్థల్లో, ఈ సంవత్సరాంతంలోగా దాదాపు ఒక వేయి జాతీయ సమైక్యతా సమితులను ఏర్పాటు చేయటం జరుగుతుంది.

మత, సాంఘిక ఉద్రిక్తతలకు వ్యతిరేకంగా పోరాడే ఈ సమితులను విద్యార్థులు, అధ్యాపకులు ఏర్పాటు చేస్తారు.

"వారికి ఎవరి ఒక్కరికి చెందినది" అనే లక్ష్యంతో దీని కార్యక్రమం పుంటుంది. మత కల్లోలిత ప్రాంతాలలో సహాయక, పునరావాస కార్యక్రమాలను చేపట్టేందుకు ఈ సమితులు "శాంతి దళాల"ను నడుపుతాయి.

ఈ పూర్తి పథకానికి కేంద్ర విద్యాసంస్థలు, యితరులు సర్వేసులు అర్థికంగా సహాయం అందిస్తాయి.

ఈ కార్యక్రమం నుండి మనం గొప్పగా ఆశించి ప్రారంభిస్తున్నాం అని విద్యావేత్తలు విద్యార్థి నాయకులు రెండుకోట్ల పదమూడు మంది కేంద్ర విద్యాసంస్థల్లో విద్యార్థి నాయకులు పాల్గొన్నారు. విద్యార్థి నాయకులు ఈ సమితులలో అధ్యాపకులు 50 శాతం ప్రాతినిధ్యం వుంటుంది. మిగతా వారు విద్యార్థి ప్రతినిధులు వుంటారు. ఈసమితి సభ్యత్వం 25 పైసలు మాత్రమే.

సమితి కార్యవర్గానికి 60 శాతంమంది సభ్యులు ఎన్నుకుంటారు. అన్ని జీవన రంగాల నుండి వచ్చిన మిగతా స్థానాలకు విద్యా సంస్థలు ఉపాధ్యక్షులను, సిబ్బందిని నామినేట్ చేస్తారు.

ఒక కార్యక్రమం ప్రకారం

ఇద్దరు యువతుల అరెస్టు

న్యూఢిల్లీ, జూలై 9

న్యూఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ గెస్ట్‌హౌస్ క్వార్టర్స్‌లో నేటి సాయంత్రం పోలీసులు ఇద్దరు యువకులు, రిసెప్షన్ ఆఫీసరు, స్కూటర్ డ్రైవర్లను అరెస్టు చేశారు.

అరెస్టయిన ఇద్దరు యువకులు వేశ్యలని పోలీసులు చెప్పారు. వీరిద్దరూ గెస్ట్‌హౌస్‌లో అర్ధనగ్న స్థితిలో బ్రాందీ తాగుతూ ఉండగా పోలీసులు అరెస్టు చేశారు.

ఆ గృహం అసితీ వర్మలకై వినియోగించబడుతున్నదని సమాచారం అందిన వెంటనే పోలీసులు గృహంపై దాడిచేశారు. రిసెప్షన్ ఆఫీసరుతోసహా అక్కడున్న ఇద్దరమ్మాయిలను అరెస్టు చేశారు.

వీరిద్దరిలో ఒక యువతి రాజధానిలోని మరొక స్టేట్ గెస్ట్‌హౌస్‌లో ఉద్యోగి. స్కూటర్ డ్రైవరు, మరొక అమ్మాయి ఆ కార్యకలాపాలకు ఏజెంట్లుగా పనిచేస్తున్నారని పోలీసులు చెప్పారు.

తంతితపాలా శాఖ

హైదరాబాద్ - విజయవాడ పెడన్‌లోని కో-ఆప్టియల్ రిపీటర్ స్టేషన్‌కు 62 స్టీల్ పోర్‌లు సప్లయిచేయుటకు పెండ్లు 10-8-70 మధ్యాహ్నం 1 గంటవరకు కోరబడుచున్నవి. పెండ్లు వరకటులు, నమూనాలు, డ్రాయింగ్‌ల కొరకు అకౌంట్సు ఆఫీసర్, కో-ఆప్టియల్ కేబుల్ ప్రాజెక్టు, 10-4-2 మషాల్ టాంక్, హైదరాబాద్.28 వారికి రు. 5లు చెల్లించి పొందవచ్చును.

davp-710(209)/70.

ప్రకటన

'ఏటి పెంట్రలు ఫైనాన్షియల్ సిండికేటు' అను పథకము ది 6-7-1970 నుండి రద్దు పరచబడినది. పదకు వర కము యొక్క అన్నులు, అప్పులు ఒకపార్టనరయిన యాతం గోపాలరావుగారు తీసుకొని యున్నారు. అందువలన రెండవ పార్టనరయిన శ్రీ చిల్లా సత్యనారాయణమూర్తిగారికి పదకు లేదీ 6.7-1970 నుండి పథకము పేరుతో చేయబడే ఎట్టి అప్పులకు గాని, ఇతర దర్యలకు గాని ఎట్టిబాధ్యతలేనిది యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు,
యాతం గోపాలరావు,
చిల్లా సత్యనారాయణమూర్తి.

థాయ్‌లో పన్నుల వ్యతిరేక వెల్లువ

సైనిక పహారాతో బిల్లుపై ఓటింగ్

కమ్యూనిస్టు నాయకుల నిర్బంధం

బాంగ్‌కాక్, జూలై 9

థాయ్ రాజధానిపై కమ్యూనిస్టులు దాడి చేయబోతారనే సాకు కల్పించి, రాజధాని అంతటా గట్టి సైనిక బందోబస్తు ఏర్పాటు చేసినా కూడా, 'పన్ను హెచ్చింపు బిల్లు'పై జరిగిన ఓటింగులో ఒక్క ఓటు మెజారిటీతో మాత్రమే థాయ్ ప్రభుత్వం గెల్చింది. ఈ సందర్భంగా థాయ్ ప్రభుత్వం 8 మంది కమ్యూనిస్టు నాయకులను అరెస్టు చేసింది.

థాయ్‌లాండ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బిల్లును వ్యతిరేకంగా, అధికారపక్ష సభ్యులలో కొంతమంది ప్రతిపక్ష సభ్యులలో చేరి బిల్లును వ్యతిరేకంగా ఓటు చేశారు.

సిమెంట్, పెట్రోల్‌పై విధించినపన్నులో 20 శాతం ఇంకా కొన్ని యితర 20 వస్తువులపై కొంతశాతం పన్నును తగ్గిస్తామని థాయ్ ప్రధాని ఫీల్డ్‌మార్షల్ థానమ్ కిత్తకాచార్ హామీ యిచ్చిన పిదప, ఓటింగులో ఒక్కఓటు మెజారిటితో మాత్రమే ప్రభుత్వం నెగ్గింది.

ప్రభుత్వ భవనాలు, సైనిక స్థావరాలపై దాడి చేయడానికి కమ్యూనిస్టులు కుట్ర పన్నారని ఆరోపిస్తూ, ప్రధాని ఒక వజ్రాన్ని సభలో చదివిన తర్వాత బిల్లుపై చర్చ ప్రారంభమైంది.

చర్చా సమయంలో సభలో పూర్తి ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

కమ్యూనిస్టులను హింసించడానికి, భయపెట్టడానికి మాత్రమే ప్రధాని గట్టి సైనిక బందోబస్తు ఏర్పాటు చేశారని ప్రతిపక్ష పార్టీ (డెమోక్రాట్ పార్టీ) సభ్యులు విమర్శించారు.

జీవన ప్రమాణాన్ని పెంచడానికి ఉద్దేశించబడిన ఆ బిల్లును వ్యతిరేకించడానికి తమకు స్వేచ్ఛ లేకుండా చేశారని కూడా ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వాన్ని తీవ్రంగా ఖండించారు.

తాజా వార్తలు

బాంగ్‌కాక్, జూలై 9

థాయ్‌లాండ్ ప్రభుత్వం 8 మంది కమ్యూనిస్టులను అరెస్టు చేసిందని థాయ్‌లాండ్ ప్రధాని థానమ్ కిటికాచార్న్ నేడు రేడియోలో ప్రకటించాడు.

అరెస్టయినవారిలో కమ్యూనిస్టు నాయకుడు ట్రాసెట్ ఇవ్ చై (60 సంవత్సరాలు) కూడా ఉన్నాడు.

థాయ్‌లాండ్ ప్రభుత్వం గత మూడేళ్ళుగా చేసిన ప్రయత్నాలవల్ల థాయ్‌లాండ్‌లో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం నాశనం కాబడిందని ప్రధాని రేడియో ప్రసంగంలో తెలియచేశారు.

పన్నుల డిక్రీ

థాయ్‌లాండ్ పార్లమెంటులో యీ రోజు 'పన్నుల డిక్రీ' చర్చకు వస్తుంది.

థాయ్‌లాండ్ అధికార పార్టీలోని 40 మంది సభ్యులు, మొత్తం ప్రతిపక్ష సభ్యులు 'పన్నుల డిక్రీ' ఓటింగులో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు చేయడానికి గత రాత్రి నిర్ణయించారు.

దేశ ఆర్థిక పరిస్థితి దుర్గమవరచేందుకు పన్నుల బిల్లును ప్రవేశపెడుతున్నామని, ఆ బిల్లును ఓటుకొస్తేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని థాయ్ ప్రధాని గతరాత్రి తమ రేడియో ప్రసంగంలో చెప్పారు.

అమెరికా సైన్యాల ఉపసంహరణ

అమెరికా రక్షణమంత్రి ప్రకటన

వాషింగ్టన్, జూలై 10

వియత్నాం యుద్ధంనుంచి అమెరికా తమ సైన్యాలను అత్యంత త్వరితంగా ఉపసంహరించుకుంటుందని, దక్షిణ కొరియా నుంచి అమెరికా సైన్యాల ఉపసంహరణ 1971 నాటికి పూర్తి అవుతుందని, అమెరికా రక్షణశాఖ మంత్రి మెల్విన్ లేయర్డ్ నేడు పెంటాగన్ వద్ద జరిగిన ఒకవార్తా సమావేశంలో హామీ యిచ్చారు.

ఇజ్రాయిల్ భద్రత,రక్షణార్థం తామిచ్చిన హామీలను అమెరికా నిలబెట్టుకుంటుందని చెప్పుతూనే, ప్రస్తుత వత్సరం క్రింద పశ్చిమాసియాకు సైన్యాన్ని పంపే యోచన ఏదీ లేదని మెల్విన్ లేయర్డ్ తెలియచేశారు.

వచ్చే అక్టోబరు నాటికి వియత్నాంనుంచి 50 వేల సైనికులను వెనక్కుహరించే లక్ష్యాన్ని సాధించేందుకు అమెరికా అధ్యక్షులు ప్రయత్నిస్తే బాగుంటుందని ఆయన నిర్ద్వంద్వంగా ప్రకటించాడు.

'వియత్నామీకరణ' కార్యక్రమం ప్రారంభమైనాక, 1968 జూలై నుంచి ఈ సంవత్సరం ఏప్రిల్ 15 లోగా వియత్నాం నుంచి 1,150వ అమెరికా సైనికులను వెనక్కు పిలిపించడం జరిగిందని అమెరికా రక్షణ మంత్రి ఆ పత్రికా సమావేశంలో అన్నారు.

అమెరికా శాంతి సంప్రదింపుల అంతర్యం

వియత్నాం విముక్తి సేనల ప్రతినిధి ప్రకటన

పారిస్, జూలై 9

ఇండోచైనాలో విముక్తి సేనలు, తమ విజయాలు సాధించాయని, విముక్తి సేనల బలాన్ని అరికట్టలేక, అమెరికా ఇండోచైనాలో శాంతి సంప్రదింపులకు దిగిందని విముక్తి సేనలు ప్రకటించాయి.

పారిస్ శాంతి సంప్రదింపుల 74 వ సమావేశంలో వియత్నాం విముక్తి సేనల ప్రతినిధి దిన్‌బాతి నేడిచ్చిన పై విషయం ప్రకటించాడు.

విముక్తి సేనలు సాధించిన విజయ పరంపర కారణంగా, అమెరికా సేనలు యుద్ధరంగంలో పెక్కు కష్టాలపాలవుతున్నాయని, ఈ కారణంగానే ఇప్పుడు అమెరికా శాంతి వచనాలు పలుకుతున్నదని ఆ ప్రతినిధి తెలియచేశాడు.

రాజకీయరంగంలోనూ, సైనిక రంగంలోనూ కూడా తమకే అనుకూల పరిస్థితులున్నవని, ఈ చేదు వాస్తవాన్ని దాచడానికి అధ్యక్షుడు నిక్సన్ ప్రయత్నిస్తున్నారని ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

ఈ సంవత్సరం మొదటి ఆరు నెలల కాలంలో విముక్తి సేనలు దాదాపు 2,30,000 శత్రు సైనికులను హతంచేయడంకాని, నిర్వంధించడంగాని చేశాయని ఆయన చెప్పాడు.

4,200 శత్రువిమానాలను కూల్చామని, 6 వేల టాంకులతో సహా మొత్తం 10 వేల సైనిక వాహనాలను నాశనం చేశామని, 250 నావలను ముంచివేశామని, 8 వేల తుపాకులను శత్రువులనుండి స్వాధీనం చేసుకున్నామని కూడా వియత్నాం విముక్తి సేనల ప్రతినిధి ప్రకటించాడు.

అమెరికా ప్రతినిధి ప్రకటన

ఎలాంటి షరతులు విధించకుండా శాంతి సంప్రదింపులు జరపడానికి అమెరికా ప్రభుత్వం సిద్ధంగా వుందని శాంతి సంప్రదింపుల 74 వ సమావేశంలో అమెరికా ప్రతినిధి అన్నాడు.

సహేతుక ప్రాతిపదికపై సంప్రదింపులు జరపడానికి మీరు సిద్ధంగా వుంటే, శాంతి సంప్రదింపుల దర్బార్లో మనం తప్పక పురోగమనం సాధించగలమని అమెరికా ప్రతినిధి పేర్కొన్నాడు.

353 వ భూ ఉపగ్రహప్రయోగం

సోవియట్ చే

మాస్కో, జూలై 9

సోవియట్ నేడు 353 వ కృత్రిమ భూ ఉపగ్రహాన్ని ప్రయోగించినట్లు టాస్ వార్తా సంస్థ పేర్కొన్నది.

అలీన దేశాల సమావేశం గూర్చి స్వరణ్‌సింగ్ చర్చలు

న్యూఢిల్లీ, జూలై 9

పెరూలోని లుసాకా (జాంబియా)లో జరగబోయే అలీనదేశాల సమావేశంలో చర్చకు రాబోయే సమస్యలగూర్చి భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నిన్న జెనీవాలో ఇండోనేషియా విదేశాంగ మంత్రితోనూ, యుగోస్లావియా ఉప విదేశాంగ మంత్రితోనూ విడి విడిగా చర్చించారు.

భారత్, ఇండోనేషియా సంబంధాలగూర్చి కూడా శ్రీ స్వరణ్‌సింగ్ ఇండోనేషియా విదేశాంగ మంత్రి మాలిక్‌తో సంభాషణలు జరిపారని యిక్కడకు చేరిన అధికార వార్తలు తెలుపుతున్నవి.

రోజర్స్ జపాన్ పర్యటన ముగింపు

టోక్యో, జూలై 10

అమెరికా విదేశాంగ మంత్రి విలియం రోజర్స్ జపాన్ పర్యటన నేటితో పూర్తయింది. ఆయన నేడు లండన్ వెళ్ళారు.

బ్రిటన్ ప్రధాని ఎడ్వర్డ్‌హీత్, విదేశాంగ మంత్రి అలెక్‌డగ్లస్ హోమ్‌తో ఆయన చర్చలు జరుపుతారు.

టోక్యోలో ప్రధాని ఇనాకుసాటోతో తన సంభాషణలు చాలా సౌజన్యవంతంగా, చాలా ఉపయోగకరంగా ముగిశాయని రోజర్స్ చెప్పాడు.

రోజర్స్ పర్యటనవల్ల ఉద్రిక్తతలు తగ్గాయని జపాన్ అధికార్లు అన్నారు.

బ్రిటిష్ నాయకులు గూర్చి రోజర్స్ ప్రస్తావించారు. వారు కొన్ని కొత్త విధానాలు రూపొందిస్తున్నారు. విధానాలు మార్చే సమస్యపై చర్చించేందుకు యింతకు ముందు వచ్చారని రోజర్స్ అన్నారు.

పాక్‌కు ఫ్రాన్సు విమానాలు

పారిస్, జూలై 8

ఫ్రాన్సు నుంచి అత్యధిక సంఖ్యలో యుద్ధ విమానాలను కొనడానికి పాకిస్తాన్ యోచిస్తున్నట్లు అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఫ్రాన్సులోని ఒక ప్రైవేట్ కంపెనీ నుంచి మిరేజ్ యుద్ధవిమానాలు కొనే విషయమై కూడా పాక్ ప్రభుత్వం సంప్రదిస్తున్నదని ఆ అభిజ్ఞవర్గాలు తెలియచేశాయి.

పాకిస్తాన్ యిప్పటికే 18 ప్రెంచి మిరేజ్ యుద్ధ విమానాలు కలిగి ఉంది.

ఒక్కొక్క ప్రెంచి మిరేజ్ యుద్ధ విమానం ఖరీదు దాదాపు రు. 1.12 కోట్లు ఉంటుంది.

బస్సు బావిలోపడి 25 మంది మృతి

బొంబాయి వద్ద

బొంబాయి, జూలై 10

ఇక్కడికి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న డోంగ్రి గ్రామంవద్ద నిన్న ఒక ఆర్. టి. సి. బస్సు ప్రమాదవశాత్తూ రోడ్డుప్రక్కనున్న బావిలో పడిపోయిన సందర్భంగా 25 మంది ప్రయాణీకులు మరణించి వుండవచ్చునని భావిస్తున్నారు.

గాయపడినవారి నందరినీ వెంటనే దగ్గరలోవున్న దవాఖానాకు చేర్చారు. బస్సు డ్రైవరుకుకూడా తీవ్రమైన గాయాలు తగిలాయి.

బస్సులోఉన్న ప్రయాణీకుల సంఖ్య వివరాలు అధికారికంగా తెలియాల్సివుంటుంది.

బస్సు ప్రమాదం జరిగిన సమయంలో భారీ వర్షం పడుతున్న కారణంగా, రక్షణ కార్యక్రమాలు వెంటనే చేయలేకపోయారు. దాదాపు అరవైమంది గాయపడ్డారు.

ఆ బస్సు రయాందర్ నుంచి ఉత్తర నవ్లదానికి వస్తున్నప్పుడు ప్రమాదం జరిగింది.

ప్రమాదం జరిగే సమయానికి బస్సులో 41 మంది ప్రయాణీకులు ఉన్నారని యు.యన్.ఐ. విలేకరి తెలియచేస్తున్నాడు. వారిలో ప్రయాణీకులు మాత్రమే దాదాపు నుంచి బయటకు రాగలిగారని కూడా యు.యన్.ఐ. విలేకరి పేర్కొంటున్నాడు.

ప్రమాదానికి గురైన ఆ బస్సు నెంబరు హెచ్, ఓ. 5871.

ఘాట్ రోడ్డునుండి దొర్లిన బస్సు

50 మందికి గాయాలు

జైపూర్ (కొరాపుట్), జూలై 10

200 అడుగుల ఎత్తు ఘాట్‌రోడ్డుపై నుండి ప్రయాణీకుల బస్సు, నిన్నటి రోజున ప్రక్కనున్న పెంపుడులో జారిపడగా, అందులోని 50 మంది ప్రయాణీకులు గాయపడ్డారని అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది.

ఈ ప్రమాదం బరంపురానికి 128 మైళ్ళ దూరంలోగల కోరాపుట్ జిల్లాలోని రాయగడ రోడ్డుపై జరిగింది.

ఈ బస్సు నౌరంగ్‌పూర్ నుండి బరంపురం ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది.

గాయపడిన వారినందరినీ రాయగడ ఆసుపత్రిలో చేర్చారు.

రెండు బస్సుల ఢీ

40 మందికి గాయాలు

కోటోడ్, జూలై 10

ఇక్కడికి 50 కిలో మీటర్ల దూరంలో నిన్న ఆర్. టి. సి. బస్సుతో ప్రయివేటు సర్వీసు బస్సు ఢీకొనగా 40 మంది ప్రయాణీకులు గాయపడ్డారు.

ఇందులో 13 మందిని ఆస్పత్రిలో చేర్చారు. మిగతా వారిని ప్రథమ చికిత్స చేసిన అనంతరం విడుదల చేశారు.

హాంగ్‌కాంగ్‌లో బిషప్ వాల్ష్

హాంగ్‌కాంగ్, జూలై 10

సాంఘైలోని మాజీ రోమన్ కాథలిక్ అమెరికన్ బిషప్ ఎడ్వర్డ్‌వాల్ష్ నేడు చైనా సరిహద్దు దాటి హాంగ్‌కాంగ్‌లో ప్రవేశించారు.

చైనా ఆయనను విడుదల చేసిన తర్వాత ఆయన యిక్కడికి వచ్చారని, 1958 నుండి చైనా ఆయనను జైళ్లో ఉంచిందని హాంగ్‌కాంగ్ కథనం.

భద్రాచలం జగదల్పూరులను కలిపే రోడ్డు

హైదరాబాద్, జూలై 9

మధ్యప్రదేశ్‌లోని జగదల్పూర్‌ను, భద్రాచలంతో కలిపే 4 మైళ్ళ రోడ్డును శ్రీమతి మంజూరు చేసింది.

ఫ్లైట్ రోడ్డు కార్యక్రమం క్రింద మంజూరు చేయబడ్డ ఈ రోడ్డుకు రు. 3 లక్షలు కేటాయించబడింది.

ఈ రోడ్డు పూర్తయితే, హైదరాబాద్, జగదల్పూర్‌కు అతిచిన్న మార్గంగుండా కలవబడుతుంది. అయితే ఇది పూర్తయ్యేసరికి 1972 వ సంవత్సరం ప్రవేశిస్తుంది.

విదేశాలకు రోస్టమ్ క్రూడ్ ఆయిల్

న్యూఢిల్లీ, జూలై 8

వర్షియన్ సింధు శాఖలోని భారత్ క్రూడ్ ఆయిల్ వాటాలను ఒక విదేశ సంస్థ కొనుగోలు చేసే విషయమై ప్రస్తుతం సంప్రదింపులు జరుగుతున్నాయి.

ఈ సంప్రదింపులు జయప్రదమైతే, ఆ విదేశ సంస్థతో భారత్ ఒక దీర్ఘకాలిక ఒప్పందాన్ని కుదుర్చుకోవచ్చునని తెలుస్తున్నది.

నూనె, సహజ వాయువుల కమిషన్‌కు అనుబంధ సంస్థగా ఉన్న హైడ్రోకార్బన్స్ ఇండియా లిమిటెడ్ ప్రస్తుతం ఫ్రాన్సు దేశానికి రెండేళ్ళలో 5 లక్షల టన్నుల రోస్టమ్ క్రూడ్ ఆయిల్ (వర్షియన్ సింధు శాఖలోని ఆయిల్)ను సరఫరా చేయడానికి ఒప్పందం కుదుర్చుకుంది.

నకిలీలు ఉన్నాయి!
జాగ్రత్త!
'శ్రీ గిరిజా గైడ్'ను
ఈ క్రింది అనవాళ్ళతో గుర్తించండి
"శ్రీ గిరిజా గైడ్" అట్టపైన
రచన: శ్రీ బి. శోభనాచలం
ప్రచురణ: శ్రీ గిరిజావాణి పబ్లిషర్స్
అని ఉంటుంది - గమనించండి!



విజయవాడ-శేష్‌మహల్
విశాఖపట్నం-ప్రభాత్
గుంటూరు-నాజ్ (A.C.)
రాజమండ్రి-అప్సర
కాకినాడ-వెంకటేశ్వర
త్వరలో - బందరు మినర్వా





విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ప్రింటర్, పబ్లిషర్ (బి. కొత్తపల్లి రాజారావు) ఎడిటర్: వేమూరిపల్లి శ్రీకృష్ణ. ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-1